
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
బుధవారం
06 నవంబర్ 2024
పేజీలు : 08

# అవినీతిమయం..!

## చిన్న స్థాయి ఉద్యోగి నుంచి అధికారి వరకు పైసా లేనిది పనికాదు

## అవినీతికి కేరాఫ్ పలు ప్రభుత్వ కార్యాలయాలు



- ముడుపులు అందజేస్తే ..చకచకా పనులు
- ప్రైవేట్ వ్యక్తులతో వసూళ్లు
- పని కోసం కార్యాలయాలకు వెళ్లాలంటేనే జంకుతున్న సామాన్యులు
- దళారులు, పైరవీకారులను కలిశాకే పనులు
- పనికో రేటు..లేదంటే రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే
- ఇటీవల కాలంలో అవినీతి అధికారులపై ఏసిబి దాడులు.. పిర్యాదులతో బయట పడిన అసలు నిజాలు

వనపర్తి బ్యూరో, నవంబర్ 05 (జనంసాక్షి)

ఒకప్పుడు కొన్ని శాఖలకే పరిమితమైన అవినీతి నేడు అన్ని శాఖలకు విస్తరిస్తోంది.ప్రభుత్వ ఉద్యోగం అంటే ప్రజల నుంచి డబ్బు లాగడం అన్నట్టుగా తయారైంది.వనపర్తి జిల్లాలో పలు ప్రభుత్వ కార్యాలయాలు పూర్తి అవినీతిమయంగా మారిపోయాయి.ఇటీవల ఏసీబి దాడుల్లో ఉద్యోగులు పట్టుబడిన సందర్భాలు ఉన్నాయి.వనపర్తి సబ్ రిజిస్ట్రార్, రెవెన్యూ, విద్యుత్, ఎక్సైజ్,డిటివో, మున్సిపల్ శాఖలకు దీటుగా పలు శాఖల్లో అవినీతి రాజ్యమేలుతోంది. ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించుకొని అధికారులు  వేల రూపాయలు దండుకుంటున్నారు.ఎంతో కొంత ముట్టజెప్పితే గాని సర్కారు కార్యాలయాల్లో పని జరగడం లేదంటే అతిశయోక్తి లేదు. రెవెన్యూ, ఎక్సైజ్, డీటిఓ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు తోడుగా మున్సిపల్, రవాణా, రెవెన్యూ శాఖలు అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పైసలివ్వనిదే ఫైల్ కదలదు

రెవెన్యూ ,మున్సిపల్, ఆర్టీవో, అబ్కారీ, రెవెన్యూ, విద్యుత్ కార్యాలయాల్లో ఏ చిన్న పనికి వెళ్లిన పైసలు లేనిదే ఫైల్ కదలడం లేదనే విమర్శలు ప్రజల నుంచి వెలువెత్తుతున్నాయి.లంచమిచ్చుకోలేని ప్రజలు అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాల్సిందే.

10లో..

# ప్రాథమిక పాఠశాలలకు అప్రకటిత సెలవు



- విధులకు హాజరుకాని ఉపాధ్యాయులు
- విందులు వినోదాల్లో ఉపాధ్యాయులు, ఎంఈఓ, డిఇఓ
- ఉపాధ్యాయులకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓ, డిఇఓ

కొల్చారం (జనం సాక్షి)

కొల్చారం మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు మంగళవారం అప్రకటిత సెలవు ప్రకటించారు. ఉపాధ్యాయులు ఉద్యోగులు బదిలీ సహజం బదిలీ జరిగినప్పుడు పాఠశాల సమయం తర్వాత బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఉద్యోగులకు సన్మానం చేస్తుంటారు. కానీ అందుకు భిన్నంగా కొల్చారం మండలంలో మంగళవారం ఇటీవల బదిలీ అయిన ఎంఈఓ నీలకంఠం సన్మాన వేడుకను మంగళవారం ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు నిర్వహించారు. మంగళవారం మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలను మూసివేశారు. పొతంశెట్టిపల్లి చౌరస్తాలోని ఒక ఫంక్షన్ హాల్ లో విందులు వినోదాల తో ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎంఈఓ నీలకంఠం వీడ్కోలు వేడుకను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంఈఓ సత్యనారాయణరావు జిల్లా విద్యాధికారి మండల ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ హాజరయ్యారు. పాఠశాల పని సమయంలో విందులో వినోదాలలో ఉపాధ్యాయులు మునిగిపోవడం దానికి ఉన్నతాధికారులైన ఎంఈఓ, డీఈవోలు వత్తాసు పలకడం ఏమిటని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువజన సంఘాల నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై కొల్చారం ఎంఈఓ సత్యనారాయణరావును వివరణ కోరగా పాఠశాలలు మూసివేసి ఉపాధ్యాయులు వీడ్కోలు సమావేశానికి వచ్చిన మాట వాస్తవమేనన్నారు.

# కుక్కలను తరలిస్తాం..!

## మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ సాయినాథ్

**(జనం సాక్షికి స్పందన)**



పెబ్బేరు నవంబర్ 5 (జనం సాక్షి)

ఊరంతా కుక్కల గోల.. తస్మాత్ జాగ్రత్త  జనం సాక్షి కథనానికి మున్సిపాలిటీ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ స్పందించారు. మంగళవారం కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ, బుధవారం నుండి కుక్కల పట్టే ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు. ఇటీవల చాలా రోజులుగా కుక్కలు బెడద అధికమైందని, వాస్తవంగా పలు కాలనీలలో గుంపులు గుంపులుగా తిరుగుతూ, కొంతమందిని కరిచాయాన్ని ,ప్రజలను భయభ్రాంతులను గురిచేసిన సంఘటనలు ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు. ప్రజలకు భద్రత కల్పించే బాధ్యత తమదేనని వీటిని పూర్తిస్థాయిలో అరికడితే బాగుంటుందని, పాలకవర్గం భావించిందని గుర్తు చేశారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తే విషయాలను మీడియా తమ దృష్టికి తీసుకురావాలని, దీని ద్వారా పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని చైర్మన్ స్పష్టం చేశారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ

**నారాయణఖేడ్ నవంబర్ 5 (జనంసాక్షి)**

నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని నారాయణఖేడ్ రెవెన్యూ డివిజన్ అధికారి అశోక చక్రవర్తి తాసిల్దార్ భాస్కర్ ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. వెంకటపూర్ గ్రామానికి చెందిన ఒక రైతు మలగౌండ రెవెన్యూ డివిజన్ అధికారికి ఫోన్ చేయడంతో స్పందించిన డివిజన్ అధికారి వెంటనే వడ్ల కొనుక్కుని కేంద్రానికి చేరుకొని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎందుకు రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎందుకు తూకం చేయడం లేదని ప్రశ్నించడంతో వెంటనే స్పందించిన రెవెన్యూ డివిజన్ అధికార అశోక చక్రవర్తి రైస్ మిల్ యజమానులతో మాట్లాడారు. అదే విధంగా జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి రైతుల సమస్యలను తీసుకెళ్లారు. రైతులు పండించిన ధాన్యాన్ని సెంటర్ లో తెచ్చి ఆరబెడుతూ ఉన్నారు. వాటిని తూకం చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. రైస్ మిల్ యజమానుల ఇబ్బంది కారణంగా వడ్లను తూకం చేయడం లేదని ఆర్డీఓ పేర్కొన్నట్లు రైతు మల్ గౌండ పేర్కొన్నారు.




## కళాశాల సమయానికి బస్సులు నడిపించాలని రాస్తారోకో

**తూప్రాన్, నవంబర్, 5(జనం సాక్షి):**

కళాశాల సమయానికి బస్సులు నడిపించాలని ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ సభ్యులు జగన్ డిమాండ్ చేశారు. తూప్రాన్ మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన 50 మంది విద్యార్థులు తూప్రాన్ పట్టణంలోని పలు కళాశాలలో చదువుతున్నారని తెలిపారు. కళాశాల సమయానికి బస్సులు రాకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు కళాశాల సమయం 9:00 గంటలకు వుంటే బస్ లు మాత్రం 10:30కి వస్తున్నాయని ఆలస్యంగా కళాశాలకు వెళ్ళితే యాజమాన్యం మందిలిస్తున్నారని తెలిపారు. సకాలంలో ఆర్టీసీ బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉదయం విద్యార్థులతో కలిసి ఘనపూర్ గేటు దగ్గర ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో, నిరసన తెలిపారు. ప్రతి రోజు కళాశాల సమయానికి బస్సులు నడిపించాలని కోరారు. వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఇక వేల ఆర్టీసీ అధికారులు స్పందించక పోతే నిరవధిక దీక్ష ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్, యావపూర్ గ్రామాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖేడ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌ను వెంటనే ప్రకటించాలి

**నారాయణఖేడ్: నవంబర్ 5 (జనం సాక్షి)**



నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డికి దళితులపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే నారాయణఖేడ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌ని ప్రకటించి దళితులపై చిత్తశుద్ధిని చూపించాలని బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ కురుమ అన్నారు. రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు నారాయణఖేడ్ మార్కెట్ కమిటీ ప్రకటించకపోవడం దుర్మార్గం. ఒక్క దళిత సామాజికవర్గానికి చెందిన వ్యక్తికీ చైర్మన్ ఇవ్వకపోవడం ఎమ్మెల్యేకు అహంకారత పాలనకి నిదర్శనం అని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి సచిన్, కిసాన్ మోర్చా అధ్యక్షులు దశరథ్, దళిత మోర్చా అధ్యక్షులు ప్రవీణ్, బీసీ మోర్చా సాయి పాల్గొన్నారు.

# ఇద్దరు నిందితుల రిమాండ్

డిఎస్పీ. ఎన్ లింగయ్య

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు ఘోగలను రిమాండ్‌కు పంపి5.3తులాల బంగారం, 35 తులాల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు నారాయణపేట డిఎస్పీ లింగయ్య తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతు మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరి నిందితులను రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. మరికల్ గ్రామానికి చెందిన మూడవత్ హన్మంతు అనే వ్యక్తి 5 రోజుల క్రితం తన కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగ నిమిత్తం తన ఇంటికి తాళం వేసి తన బంధువుల ఇంటికి హైదరాబాద్‌కు వెళ్ళినాడు.తిరిగి ఈ నెల2.న ఉదయం 9గంటలకు తన ఇంటికి వచ్చి చూడగా ఇంటి యొక్క తాళం పగలగొట్టబడి ఉంది ఇంట్లో గల బీరువా పగలగొట్టి అందులో గల 3 మాసాల బంగారు కమ్మలు 20 తులల వెండి పట్టీలు ఎవరు గుర్తుతెలియని వారు దొంగలించినారని మరికల్ పి ఎస్ లో ఫిర్యాది చేయగా మరికల పోలీస్.ఎఫ్ఐఆర్ నెం 175/2024 యూ/యస్4 331(4),305(ఏ) బిఎన్ఎస్ దీని కోసం ఒక స్పెషల్ టీం ని ఏర్పాటు చేశారని తెలిపారు. పాత నేరస్తుడైన మక్తల్ మండలం చందాపూర్ కు చెందిన తమ్మిరెడ్డి వ్యక్తి అనుమానాస్పదంగా మరికల్ బస్టాండ్ లో తిరుగుతుండగా మరికల్ పోలీసులు అతన్ని పట్టుకొని విచారించగా అట్టి నేరస్తుడు తాను మరికల్ లో చేసిన దొంగతనాన్ని ఒప్పుకొని తనతో పాటు ఇట్టి దొంగతనంలో పాలు పంచుకున్న ఇంకో నేరస్తుడు వడ్వాడు నర్సింహా గ్రామం చెప్పగా అతనిని కూడా పట్టుకొని వచ్చి విచారించగా వారు ఇద్దరు కలిసి చేసిన దొంగతనం గురించి ఒప్పుకున్నారని తెలిపారు. అదే విధంగా గత సంవత్సరం కోల్వూర్ నరసింహ మరికల్ మండల పూసల్ పహాడ్ గ్రామం లోని అర్ధ రాత్రి సమయంలో ఎవరు లేని ఒక ఇంటి తాళాన్ని పగలగొట్టి ఇంట్లో ఉన్న బీరువాను ,దాని లాకర్ ను కూడా పగలగొట్టి అందులో ఉన్న బంగారపు కమ్మ బుట్టలు ,వెండి వస్తువులు 20,000 వేల రుపాయిలను దొంగతనం చేసి తన ఇంట్లో దాచి ఉంచినదాని తెలిపినాడని తెలిపారు. కోల్వూర్ నరసింహ మరికల్ గ్రామం లో పగలు పూట రెక్కి నిర్వహించి ఎవరు లేని ఒక ఇంటిని చూసి ఆ ఇంటి మెట్ల దగ్గర ఉన్న ఇంటి తాళాన్ని తీసుకొని ఇంటి తాళం



తీసి ఇంట్లోకి వెళ్ళి ఇంట్లో ఉన్న బీరువాని పగలగొట్టి అట్టి బిరువాలో గల బంగారు మకర కొండలను, బంగారు బుట్టలు, బంగారపు ఉంగరం, బంగారు చైన్, బంగారు గుండ్లు,2 బంగారు గాజులు మరియు 5,000/- రుపాయిలు నగదుని దొంగతనం చేసి తన ఇంటికి తీసుకొని వెళ్ళి ఇంట్లో దాచి పెట్టినాడని తన నేరాలను ఒప్పుకున్నాడని తెలిపారు. ఈ మాడు కేసులకు సంబందించి కోల్వూర్ నరసింహ ఇంటికి వెళ్ళగా అతను తన ఇంట్లో దాచి ఉంచిన మాడు కేసులకు సంభందించిన బంగారు,వెండి వస్తువులను చూపించినాడని తెలిపారు. అవి 35 తులల వెండి వస్తువులు, 5.3 తులల బంగార వస్తువుల వాటి విలువ .3,71,000 రూపాయలు ఉంటుందని వాటిని రికవరీ చేసి నిందితులిద్దరిని రిమాండ్ చేయడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. కేసులను చేదించడంలో బాగా పని చేసిన మరికల్ సిఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ మురళీ, క్రైమ్ టీమ్ రవీందర్, తిరుపతి రెడ్డి లను డీఎస్పీ అభినందించి క్యాష్ రివార్డ్ ఇచ్చారు.

## విద్యార్థులను సన్మానించిన శ్రీ శ్రీరంగాపూర్ ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు.!

**(శ్రీరంగాపూర్ అక్టోబర్ 5 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శ్రీరంగాపూర్ మండల ఎస్సీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్-14 బాలికల కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి గెలుపొందిన విద్యార్థులకు మరియు రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీలకు ఎన్నికైన రజిత మరియు శ్రావణి లను కూడ శాలువాలతో ఘనంగా సన్మానించి, అదేవిధంగా పాఠశాల పిఈటి మద్దమ్మ మరియు కబాడీ కోచ్ ప్రవీణ్ కుమార్ లను కూడా శాలువాలతో సన్మానించి అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలోఎస్సీ పెడరేషన్ జిల్లా కన్వీనర్ బహుజన రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలలో కూడా మంచి నైపుణ్యం ఉండాలి, ఆడపిల్ల అంటే అబల కాదు - సబల అని నిరూపిస్తూ నేటి సమాజంలో మగవారితో పోటీ పడుతూ అన్ని రంగాలలో ముందుకు సాగుతున్న శ్రీరంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం జరిగిందన్నారు. అందుకు నేను మిమ్మల్ని



అభినందిస్తున్నాను. మీరు మునుముందు ఇలాంటి ఎన్నో క్రీడలలో పాల్గొని గెలుపొందుతూ మన శ్రీరంగాపురం మండలానికి ఒక మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాని వారు మాట్లాడడం జరిగింది. మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ జె. పర్వతాలు మాట్లాడుతూ మా ఎస్సీ ఫెడరేషన్ శ్రీరంగాపురం మండలంలో అందరికీ అందుబాటులో కచ్చితంగా ఉంటుంది. శ్రీరంగాపురం నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నిక కావడం నిజంగా మన శ్రీరంగాపురం మండల కేంద్రానికి చాలా గర్వకారణమన్నారు. జూనియర్ కాలేజ్ లెక్చరర్ జె.కురుమూర్తి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు ఉంది. అలాంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో తమ శిష్యుడు ప్రవీణ్ కుమార్ శిక్షణ ఇస్తూ వారి శిక్షణతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచి గుర్తింపు, పేరు తీసుకురావడం జరిగింది అని, ఈరోజు మనము ప్రతి క్రీడలలో రాణించాలి అంటే నైపుణ్యం ఒక్కటే కాదు.. మంచి చదువు కూడా అవసరమని, అలాంటి చదువును కచ్చితంగా చదువుతూ చదువుతోపాటు క్రీడలలో కూడా పాల్గొనాలని వారు మాట్లాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఫెడరేషన్ బహుజన రమేష్, మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ జె.పర్వతాలు , మండల సెక్టార్ కన్వీనర్ జె. ఆశన్న , పట్టణ ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ కె.రవి, పట్టణ ఉపాధ్యక్షులు కె.రవికుమార్, ఎస్సీ పెడరేషన్ యువజన కన్వీనర్ జె వంశీ కుమార్ , సెక్టార్ జెనరల్ సెక్రటరీ కె .శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జె.లక్ష్మణ్, జె.రవికుమార్, కే నాగరాజు, పట్టణ యూత్ కన్వీనర్ బి సంపత్ కుమార్, జల్లాపురం సాయి కృష్ణ, సొప్పరి రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఈటి మేడం మద్దమ్మ, ఉపాధ్యాయ బృందం మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజీ లెక్చరర్ జె కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ తృతీయ వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరణ

### కాంగ్రెస్ నాయకుడు పులిమామిడి రాజు

**సదాశివపేట నవంబర్5(జనం సాక్షి).**

సదాశివపేట మండల పరిధి మద్దికుంట చౌరస్తాలో నెలకొల్పినటువంటి శ్రీ వైష్ణవి మాత, హనుమాన్, ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయము తృతీయ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రికను మంగళ వారం నాడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పులిమామిడి రాజు ఆవిష్కరించారు.అనంతరం శ్రీ హరిచంద్ర మహారాజ్ మాట్లాడుతూ ఈ నెల 13 బుధవారం నుండి 15 శుక్రవారం వరకు శ్రీ హరి చందర్ పూర్వమఠం నుండి శ్రీ వైష్ణవి హనుమాన్ ద్వాదశ జ్యోతిర్లింగముల వరకు 51 కలశములతో శోభాయాత్ర జరుగుతుందని, 13వ తేదీ రోజు గోపూజ, గజారోహణం,గణపతి పూజ, అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం,15 వ తేదీన ఆవాహిత దేవత పూజ, మహా రుద్రాభిషేకం, శ్రీ రుద్ర హోమం, పూర్ణాహుతి, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమములు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ



అవధూత గిరి మహారాజు బర్దిపూర్, శ్రీశ్రీ దేవగిరి మహారాజ్ ముంగి స్వాములు పాల్గొంటున్నారని అన్నారు.అనంతరం పులిమామిడి రాజు మాట్లాడుతూ దైవ చింతన అనేది మనిషికి ఉల్లాసాన్ని, ఆనందాన్ని మరియు భక్తి పరవశాన్ని కలిగిస్తుందని అన్నారు. ఇట్టి భగవత్ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫుల్ సింగ్ మహారాజ్, లక్ష్మణ్, శివకుమార్ ముదిరాజ్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, నల్ల ఆనంద్ (చిన్న ), రాము, అఖిల్, నరేష్, మనోజ్, సోమ శంకర్, మునిపల్లి రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

## ఐసీడీఎస్ సూపర్ వైజర్ షాహీన్

**వనపర్తి,నవంబర్05(జనంసాక్షి):**
వనపర్తి జిల్లా పాన్ గల్ మండల పరిధిలోని జమ్మాపూర్ గ్రామంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశామని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ షాహిన్ బేగం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీ ద్వారా బాల్య వివాహాలను అరికట్టడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడం, బాలల హక్కులను కాపాడడం వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి పెళ్లిళ్లు చేయకూడదని పిల్లలని బడికి మాన్పించి పనిలో



ఉంచినట్లయితే బాల కార్మిక చట్టం కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని పాల్గొన్న మత పెద్దలపై మరియు సంబంధితుల మీద కేసులు అమలు ఉంటాయని చెప్పడం జరిగింది. పాన్గల్ మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు వేయడం జరిగింది. బాల్యవివాహాలు చేస్తున్నట్లు ప్రోత్సహించిన వారిపై కఠినంగా చర్యలు ఉంటాయని చట్ట వ్యతిరేక మైన పనులుగా భావించి వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పోలీస్ 100 లేదా సంబంధించిన అధికారులకు తెలియజేయాలని తెలిపారు. డీసీపీయూ అవుట్ రీచ్ వర్కర్ జీవిత మాట్లాడుతూ 2006 బాల్య వివాహాల నిషేధ చట్టం ప్రకారం బాల్య వివాహాలు జరిగితే శిక్షార్హులు అవుతారని తెలిపారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సోషల్ మొబిలైజర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఈ కమిటీ ద్వారా గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాల్యవివాహాలను అరికట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హుస్సేన్, రాములు టీచర్, అంగన్వాడీ టీచర్స్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రస్లాబాద్ సర్వేనెంబర్ 258 డిడిపిసి లేఔట్‌ను రద్దు చేయాలి

- డిటిపిసీ లే అవుట్‌లో మూడు 4 ఫీట్లలోనే నీళ్లు
- డిటిపిసి గ్రామపంచాయతీ అనుమతి అవినీతిమయం
- సిపిఎంకొమరవెల్లి మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో వెంచర్ పరిశీలన

**కొమురవెల్లి (జనం సాక్షి)**
కొమురవెల్లి మండలం సిద్దిపేట జిల్లా అయినాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో గల రస్లాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి దుర్గమ్మ గుడి దగ్గర డిటిపిసి లేఔట్‌ను సిపిఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి బృందం పరిశీలించారు. తనంతరం వారు మాట్లాడుతూ ఈ డిటిపిసి లేఔట్ సర్వే నెంబర్ 258 వ్యవసాయ భూమిని వ్యవసా ఏ తర తన భూమిగా మార్చి అక్కడ బాయి ఉండే



దానిని కూడా పూడ్చి ఈరోజు డిటిపిసి లేఔట్‌గా ప్లాట్లుగా మార్చిన పరిస్థితి ఉంది. ఈ ప్లాట్‌ల విషయంలో గతంలో ప్రభుత్వ ఇరిగేషన్ రెవెన్యూ పంచాయతీరాజ్ గార్లకు ఈ భూమి డిటిపిసి లేఔట్‌కు పనికిరాదు ఈ భూమి సుమారు ఐదు ఫీట్ల వరకు మట్టి పోసిన పరిస్థితి ఉంది. ఈ మట్టిపై మూడు ఫీట్లలలో నీళ్లు వస్తున్నాయి. వాళ్లు పోసిన మట్టిలోనే జెసిబి గుంత తీస్తే నీళ్లు కనబడుతున్నాయి. మళ్లీ సర్వే చేసి డిటిపిసి వారు ఇరిగేషన్ వారు సంబంధిత అధికారులు కాలువకు హద్దులు పెట్టి తప్పుడు పద్ధతిలో ప్రజలను మోసం చేసేటట్టు డిటిపిసికి మళ్ళీ అప్రూవల్యడం కరెక్ట్ అయిన పద్ధతి కాదు దీనికి ప్రధానమైన బాధ్యులు పంచాయతీ కార్యదర్శి డిటిపిసి అధికారి ఇప్పటికైనా ఈ భూమిని పరిశీలించి డిటిపిసి ఇచ్చిన అనుమతులను రద్దుచేసి గ్రామ పంచాయతీకి రోడ్డు దిక్కు ప్లేసులు ఇవ్వాలి. ఇదే కాకుండా పైన గుగ్గిలకుంట చెరువు ఉన్నది దానిలో నుండి వచ్చే మత్తడి ప్రధాన నీటి ఒత్తిడి మొత్తం ఈడిటిపిసి లేఔట్ పైనుండే నీళ్లు వెళ్ళుతాయి ఆ భూమి మొత్తం నీటితో ఉన్నటువంటి ప్లేసు బాయ్ ని కూడా పరిశీలించి దానిని హద్దురాలు ఏర్పాటు చేయాలి లేనిపక్షంలో గ్రామంలో ప్రజలను ఏకం చేసి ప్రభుత్వంపై అవినీతి అధికారులపై పోరాటం చేయాల్సిన పరిస్థితులు వస్తాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడూరి రవీందర్, తేలు ఇస్తారీ బాలకిషన్, కానుగుల రాజు, సున్నం యాదగిరి, కర్రోళ్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



## సిఐటియు జిల్లా నాయకులు శేఖర్

**హత్నూర, నవంబర్ 5 (జనం సాక్షి)**
ఆటో కార్మికులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సిఐటియు మోటార్ ట్రాన్స్ పోర్ట్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో జెఏసి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మహా ధర్నాకు మద్దతుగా మండల ఆటో కార్మికులు మంగళవారం దౌల్తాబాద్ బస్టాండ్ సమీపంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ఆటో కార్మిక కుటుంబాల బతుకులు అత్యంత దయనీయంగా మారాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేయడం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు ప్రతి నెలా రూ.12 వేలు అందజేసి వారిని ఆర్థికంగా ఆదుకుంటామని ఇచ్చిన వాగ్దానాన్ని ప్రభుత్వం తుంగలో తొక్కిందని వారు విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆటో కార్మికులకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి మారుతి రాజు, వెంకటేష్, పోచయ్య, రాజు, లక్ష్మారెడ్డి, షరీఫ్, బద్రి పాల్గొన్నారు.

# తూకంలో మోసం చేస్తే సహించేది లేదు

## తహసీల్దార్ నజీమ్ ఖాన్

**కంగ్టి నవంబర్ 5( జనం సాక్షి )**
వరి కొనుగోలు కేంద్రాలలో తూకం విషయంలో రైతులకు మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ నజీమ్ ఖాన్ హెచ్చరించారు. మంగళవారం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్,జంమ్గి కె, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మార్వో , డిప్యూటీ ఎమ్మార్వో జుబేర్,



సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ రైతులు చెమటోడ్చి పండించిన వరి ధాన్యం తూకంలో అవకతవకలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. తగిన మోతాదులో తేమా శాతం వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే తూకం నిర్వహించి,రైస్ మిల్ లకు పంపించాలని సీసీలకు ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వరి ధాన్యాన్ని ఒక బస్తాకి 41 కిలోల తూకం చేపట్టాలని అన్నారు.ఏఈఓ హన్మడ్లు,భార్గవ్,కు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తూకం క్రమసంఖ్య లో రసీదు రాసి ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ గుండు మోహన్, సిసి అనసూయ, సిఏ రాజు, సిఏ సుమా దేవి, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# ఆగారంలో హెల్త్ క్యాంప్

**ఖిల్లా ఘనాపురం నవంబర్ 05( జనం సాక్షి)**
ఖిల్లా ఘనాపురం మండల పరిధిలోని ఆగారం గ్రామ పంచాయతీ లో సోమవారం హెల్త్ క్యాంప్ డాక్టర్ ఆయుస్మ బేగం ఆధ్వర్యంలో నిర్వహించారు, గ్రామంలో ఉన్న ప్రజలు అధిక సంఖ్యలో హెల్త్ క్యాంప్‌లో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకొని వైద్యులు అందించిన మాత్రలు తీసుకున్నారు. ఈ హెల్త్ క్యాంప్‌లో కాంగ్రెస్ పార్టీ మండల యూవత అధ్యక్షులు మున్నూరు జయాకర్ పాల్గొని స్థానిక రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్థులకు సూచుంచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పేరు ఆయుష్మ బేగం, ఏఎన్ఎం, రుక్మిణి, ఆశా వర్కర్ లక్ష్మి, శ్రీకంత్ రెడ్డి, ఖాదర్, చెన్నయ్య, మాధవ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




# కొత్త కమిషనర్ కోసం..ఎదురుచూపు?

**పెబ్బేరు నవంబర్ 5 (జనం సాక్షి)**
పెబ్బేర్ పురపాలక నూతన కమిషనర్ కోసం ఎదురు చూస్తున్నారు. గతంలో పనిచేసిన పుర కమిషనర్ కె.ఆదిశేషులు ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. గత నెల 22వ తేదీన మున్సిపాలిటీ కార్యాలయంలో తన ఛాంబర్ లోనే 20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ఆనాటి నుండి నేటి వరకు మున్సిపల్ కార్యాలయానికి ఇంచార్జ్ కమిషనర్, పూర్తిస్థాయిలో కమిషనర్ ను ఏర్పాటు చెయ్యకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని విశ్వసనీయ సమాచారం. కార్యాలయంలో పనిచేసే కూలీలకు, ఇతర ఉద్యోగులకు జీతాలు రాలేని పరిస్థితి నెలకొంది. ఆదాయంలో పేరుగాంచిన పెబ్బేరు సంత, మున్సిపాలిటీకి కొత్త కమిషనర్‌ను నియమించకపోవడంతో సర్వత్ర విమర్శలకు నెలువైంది. ప్రభుత్వ ఉన్నతాధికారులు విధులు నిర్వహిస్తున్నప్పుడు ఏసీబీ ,తదితర కారణాలతో వారి స్థానాన్ని కోల్పోతారు. అదే స్థానంలో మరో కొత్త అధికారలను నియమించడం సర్వసాధారణంగా జరుగుతుంది. ఎందుకో మరి పెబ్బేరు మున్సిపల్ కమిషనర్‌ను నియమించకపోవడం ఏమిటని పాలకవర్గం, ప్రజల్లో ఆసక్తి నెలకొంది.



# చిరుత పులి దాడిలో రెండు మేకలు మృతి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట మండలం గని మోని బండ గ్రామానికి చెందిన వెంకటప్ప కు చెందిన మేకల పై చిరుత దాడి చేసి రెండు మేకలను బలి తీసుకుంది.సోమవారం వెంకటప్ప జీవనోపాధి దృష్ట్యా మేకలను మేపడానికి అడవికి వెల్లాడు. మేపిన తర్వాత సాయంత్రం ఇంటికి వచ్చే సమయంలో అకస్మాత్తుగా మేకలపై చిరుత పులి దాడి సిందని తెలిపారు.మేకలు చెల్లాచెదురు అవడంతో తప్పిపోయిన మేకలను వెతకుతు రెండు మేకల జాడ కనిపించలేదన్నారు.చీకటి కావడంతో ఇంటికి వెనుతిరిగి వెళ్ళమని తెలిపారు. మరుసటి రోజు మంగళవారం ఉదయం మళ్లీ వెతకడంతో ఉదయం 8:00 గంటలకు ఆ మేకలు చనిపోయి ఉండటం చ్చామన్నారు.ఈ మేకల విలువ సుమారు 18,000 వెలు ఉందని నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని రైతు వెంకటప్ప అటవీ శాఖ అధికారులను కోరారు.



## పంట కోత ప్రయోగం

**చిలప్ చేడ్ నవంబర్ 05 (జనంసాక్షి):**
మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామనికి చెందిన రైతు బేగరి బాల్ రాజ్ కు చెందిన వరి పంట పొలంలో వ్యవసాయ అధికారి భూపాల్ 5ఐ5 కొలతల ప్రకారం పంటకోత ప్రయోగాన్ని నిర్వహించినారు. ఇట్టి కొలతల ప్రకారం ఒక ఎకరాకు 30 కింటల్లా దాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భూపాల్ ఏఎస్ఓ వెంకటేశం, రైతులు అశోక్, సత్తయ్య, మల్కయ్య, యాదగిరి, అత్తయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

### ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షురాలు పురం రజిని కృపాకర్

**సదాశివపేట నవంబర్ 5 (జనంసాక్షి)**
ఈ నెల 8న తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో జిల్లాలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు, కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షురాలు పురం రజిని కృపాకర్ మంగళవారం నాడు ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ 8వ తేదీ శుక్రవారం నాడు 11 గంటలకు హైదరాబాద్‌లోని లక్డికాపూల్, ఆర్బిఐ ఎదురుగా రాష్ట్ర సంఘ అధ్యక్షురాలు కల్వ సుజాత గుప్త చైర్పర్సన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవంలో జిల్లాలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు, కుల బాంధవులుపెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలి

**రాయికోడు, నవంబర్ 5 (జనం సాక్షి)**
ఈనెల 6న జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోనీ పిఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లా, నియోజకవర్గంతో పాటు రాయికోడ్ మండలములోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిదులు అధిక సంఖ్యలో తరలిరావాలని



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి అంజయ్య విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు జహీరాబాద్ ఎంపీ, ఎమ్మెల్యేలు, పలువురు కార్పొరేషన్ చైర్మన్‌లు హాజరవుతారన్నారు. ఉదయం 11 గంటల నుండి ప్రారంభమయ్యే ప్రమాణస్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# స్కాలర్షిప్ ప్రభుత్వం బిక్ష కాదు విద్యార్థుల హక్కు

- పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి
- కల్వకుర్తి నగర శాఖ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యదర్శి అక్కి వంశీ గౌడ్

**కల్వకుర్తి నవంబర్ 05(జనంసాక్షి)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి నగర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబ్ నగర్ చౌరస్తాలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఏబీవీపీ నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్షిప్‌లను విడుదల చేయకుండా ఎట్లా అయితే విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసిందో ఈ ప్రభుత్వం కూడా ఏర్పాటు అయ్యి దాదాపు సంవత్సరం గడుస్తున్నప్పటికీ కూడా ఒక్క రూపాయి కూడా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటుఅని అన్నారు. స్కాలర్షిప్ అనేది ప్రభుత్వం వేసేటటువంటి విద్యార్థులకు బిక్ష కాదు అని స్కాలర్ షిప్ విద్యార్థుల హక్కు కాబట్టి వెంటనే స్కాలర్షిప్ లో విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఒక విద్యార్థి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల తరుణంలో ఆ విద్యార్థి అకాడమీకు సంవత్సరం అయిన తర్వాత కాలేజీ యాజమాన్యాలు రియంబర్స్మెంట్ పూర్తి మొత్తాన్ని చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ మీకు ఇస్తామని చెప్పడం జరుగుతుంది అని పేద విద్యార్థులు అంత పెద్ద మొత్తం ఫీజు చెల్లించలేక అక్కడికే స్టడీస్‌ని ఆపివేసే పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది అని తెలిపారు. కొన్ని కాలేజీలలో ఫీజు ఎంబర్స్మెంట్ విడుదల కానీ



తరుణంలో ఎగ్జామ్ ఫీజు కట్టించుకోవడానికి కూడా విద్యార్థులను ఇబ్బందికి గురి చూస్తున్నారు అని కాబట్టి ప్రభుత్వాన్ని ఒకటే డిమాండ్ వెంటనే స్కాలర్ షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ శివశంకర్ గౌడ్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ ప్రశాంత్, ఏబీవీపీ నాయకులు మోహన్, సతీష్ ,కార్యకర్తలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హింద్ వేర్‌ను సందర్శించిన గీతం విద్యార్థులు

**పటాన్ చెరువు నవంబర్ 05(జనంసాక్షి)**
గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌లోని ఏడవ సెమిస్టర్ విద్యార్థులు మంగళవారం ఇస్నాపూర్ లోని హింద్ వేర్ ఫ్యాక్టరీని సందర్శించి, వారి ట్రూఫ్లో ఉత్పత్తులతో సహా పర్యావరణ హిత తయారీ పద్ధతుల గురించి అవగాహన ఏర్పరచుకున్నారు. తమ పాఠ్యాంశాలలో భాగమైన వర్కింగ్ డ్రాయింగ్‌లపై దృష్టి సారించడమే గాక, ఆర్కిటెక్చరల్ మెటీరియల్స్ ఆచరణాత్మక వినియోగ విధానాలను స్వయంగా గ్రహించారు. మరీ ముఖ్యంగా ఐజీబీసీ ప్లాటినం రేటింగ్ పొందిన పర్యావరణ హిత తయారీ పద్ధతుల గురించి తెలుసుకున్నారు. పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో సమకాలీన ఆర్కిటెక్చర్ లో అవసరమైన అంశాలు, స్థిర తయారీ పద్ధతులు,



డిజైన్ ప్రక్రియలపై లోతైన అవగాహన ఏర్పరచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మట్టి, వ్యర్థాలు, వర్షం పైపులను, వాటి విభిన్న విధులు, నిర్మాణ రూపకల్పనలో తీసుకుంటున్న మెళకువలను పరిశీలించారు. పీవీసీ యూపీవీసీ, సీపీవీసీతో సహా వివిధ రకాల పైపుల క్లిష్టమైన తయారీ ప్రక్రియలను వీక్షించారు. నిర్మాణ పదార్థాలపై లోతైన అవగాహనను వారు పెంపొందించుకున్నారు. హింద్ వేర్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ సురేష్ కుమార్ తన నైపుణ్యాన్ని, విస్తృత అవగాహనను విద్యార్థులతో పంచుకున్నారు. గీతం అధ్యాపకులు ముక్తీశ్వర్, జబ్బార్ అహ్మద్, స్నిగ్ధ రాయ్ తదితరులు విద్యార్థులకు పరిశ్రమ సందర్శన అనుభవాన్ని అందించారు. ఈ పారిశ్రామిక సందర్శన తమ విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక మైలురాయని, ఇది వాస్తుశిల్పంలో స్థిరమైన రూపకల్పన పద్ధతుల ప్రాముఖ్యతను బలపరుస్తుందని ముక్తీశ్వర్ అభిప్రాయపడ్డారు. హింద్ వేర్ యాజమాన్యానికి గీతం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

# హిందూ ధర్మ పరిరక్షణ

## కనుమరుగవుతున్న భజనకు పునర్జీవనం

**చిలప్ చేడ్ నవంబర్ 05 (జనంసాక్షి):**
హిందూ ధర్మ ప్రచార కార్యక్రమం చిలప్ చేడ్ మండలంలోని ఫైజాబాద్ గ్రామంలోని హనుమాన్ భజన మండలి వారి ఆధ్వర్యంలో హిందూ ధర్మ పరిరక్షణ హిందూ ధర్మంలో అంతరించిపోతున్న భజన కార్యక్రమాన్ని పునర్జీవనం పోయడం కొరకు మానవులలో భక్తి మార్గం మేల్కొల్పుట ముఖ్య ఉద్దేశం హిందూ సంప్రదాయంలో అతి ముఖ్యమైనది భగవంతుని నామస్మరణ దీనిలో భాగంగా దేవాలయంలో భజనలు చేయడం ఆనాటి కాలంలో ప్రతి గ్రామంలో దేవాలయంలో భజనలు జరిపేవారు నేటి కాలంలో ఇవన్నీ అంతరించిపోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలను మరల పునర్జీవనం పోయడమే హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలు హనుమాన్ భజన మండలి ముఖ్య ఉద్దేశం అని తెలియజేశార. సోమవారం రోజు మెదక్ జిల్లా చిలప్ చేడ్ మండలంలోని సోమక్కపేట్ గ్రామంలో హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలలో భాగంగా రాత్రి 8 గంటల 30 నిమిషాల నుండి మధ్య రాత్రి 1 గంట 30 నిమిషాల వరకు ధార్మిక (భజన) కార్యక్రమాలు



నిర్వహించడం జరిగింది. సోమక్కపేట్ దేవాలయ కమిటీ సభ్యులు హనుమాన్ భజన మండలి ఫైజాబాద్ వారిని శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సోమక్కపేట్ దేవాలయం కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు. ముఖ్య సూచన మీ గ్రామాలలో ఉన్న దేవాలయాలలో హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలి. అనుకుంటే కింది నెంబర్లను సంప్రదించండి. 9908238358, 9963383309, 8008094945, హనుమాన్ భజన మండలి ఫైజాబాద్ హిందూ ధర్మ ప్రచారం.

## భారత్ మాల రోడ్డు నిర్మాణపు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 5 (జనంసాక్షి)**
గట్టు మండలోని తప్పెట్ల మోరుసు, అరగిద్ద గ్రామంలో భారత్ మాల నిర్మాణ పనులను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హైవే అథారిటీ అధికారులతో రహదారి నిర్మాణం సంబంధిత భూముల వివరాలను, భారత్ మాల రహదారి మ్యాపింగ్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా రైతుల భూములకు సర్వీస్ రోడ్లు, కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పరిగణనలోకి తీసుకోని సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన కనెక్టివిటీ అందిస్తామని అన్నారు. నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత రాణి, ఎన్‌హెచ్ఎఐ ఇంజినీర్ సురేందర్, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలి

### తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ



**తూప్రాన్ నవంబర్5( జనం సాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిదాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి సర్వేను తూప్రాన్ మున్సిపల్ ప్రజలు విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, వృత్తి, ఉపాధి, జీవన ప్రమాణాల మెరుగుదల కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలన్నారు. ప్రజల స్థితిగతులను సరిగ్గా అర్థం చేసుకున్నప్పుడే ప్రజలకు అవసరమైన అభివృద్ధిని, సంక్షేమాన్ని చేపట్టవచ్చనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఈనెల ఆరవ తేదీన చేపట్టిన సర్వేకు ప్రతి ఒక్కరూ విధిగా సమాచారం అందించి, సర్వేను విజయవంతం చేయవలసిందిగా ఆమె కోరారు. సరైన సమాచారం ఇవ్వడం వల్ల సరైన ప్రణాళికలకు అవకాశం కలుగుతుందని, సర్వే చేసేవారు సమాచారాన్ని జాగ్రత్తగా సేకరించాలని సూచించారు. సేకరించిన సమాచారాన్ని ఎవరూ బహిరంగంగా వెల్లడించరు అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని, దాట వేయవద్దని తెలిపారు. సర్వే సిబ్బందికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలు చేయడానికి అన్ని స్థాయిల అధికారులు, మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఎక్కడైనా ఎలాంటి సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని జ్యోతి కృష్ణ కోరారు. 15 రోజులపాటు జరిగే ఈ సర్వేకు సర్వే సిబ్బంది ఇంటికే వస్తారు కనుక ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. మీ ఇంటికి వచ్చే సర్వే సిబ్బందికి తూప్రాన్ మున్సిపాలిటీ ప్రజలు తగిన విధంగా సహకారం అందించి, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న "ప్రయోజనకరమైన సర్వే"ను విజయవంతం చేయాలని వారు కోరారు.

## విధ్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

**వీపనగండ్ల, నవంబర్ 5 (జనంసాక్షి).**
వీపనగండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల నందు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్ఐ రాణి పాల్గొని మాట్లాడుతూ..విధ్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని లక్ష్య సాధనకు ప్రణాళిక ప్రకారం చదువుకుని మంచి ఉద్యోగం సాధించి ఉన్నంతగా జీవించాలని అందుకు ప్రభుత్వము ఎన్నో రకాల అవకాశాలు కల్పిస్తుంది అని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యం పెట్టుకోవాలని అప్పుడే విజయం వరిస్తుందన్నారు. అదే విధంగా బాలికలు సమాజంలో గౌరవప్రదంగా జీవించాలి ఇతరులు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే 1098,100 టోల్ ఫ్రీ నెంబర్ లకు సమాచారం అందించి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమములో కెజిబివి స్పెషల్ ఆఫీసర్ అరుణ, ఉపాధ్యాయురాలు మమత, పారిజాత, మాధవి, రాధిక, జ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ఖిల్లాలో 8వ వారం హనుమాన్ చాలీసా సమూహిక పఠనం

**ఖిల్లా ఘనాపురం నవంబర్ 05 (జనంసాక్షి)**
ఖిల్లా ఘనాపురం మండల కేంద్రంలోని స్థానిక బజారు ఆంజనేయస్వామి దేవాలయం లో ప్రతి మంగళవారం ఓం కారం నాదం, హనుమాన్ చాలీసా పారాయణం సందర్భంగా ఈ 8 వా మంగళవారం సత్ సంఘ్‌లో భాగంగా ఓం కారంతో పాటు విజయ మహామంత్రం,శాంతి మంత్రం సామూహిక పఠనంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది, గ్రామంలోని కుమ్మరి విధి ఆంజనేయ స్వామి దేవాలయం, శివాలయంలో నిత్య దీపారాధన జరిపించడానికి స్థానిక వ్యాపారస్థులు మురళీకృష్ణ, గ్రామ దేవత ఈదమ్మ దేవాలయంలో నిత్య దీపారాధన కోసం కొక్కళ్ళ బాలింగం ముందుకు వచ్చిన సందర్భంగా వారికి గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కృష్ణయ్య గౌడ్ ,కొక్కోళ్ల. బల్ లింగం విక్రం, కేశవులు, అరవింద్ ,బుచ్చిబాబు గౌడ్, ఆశన్న, పోల్చటి శ్రీనివాసులు, వడ్డే శాంతయ్య, దీవిటి సత్యం, బురాన్ శ్రీను, పాలవది రాజు, పేపర్ చెన్నయ్య, బుర్ర రామకృష్ణ, నరసింహ, అశోక్, రాజు, పెంటయ్య, గౌనెలా శ్రీనివాసులు, మధు పాల్గొన్నారు.




## నేటి నుంచి శ్రీ మహాలింగరాయ స్వామి జాతర ఉత్సవాలు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
మండలంలోని సింగారం గ్రామంలో గట్టుపై వెలిసిన శ్రీ మహాలింగరాయ స్వామి జాతర ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం అవుతాయని బీరప్ప దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పాపనొళ్ల సిద్దప్ప ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం బీరప్ప దేవాలయం నుంచి మహాలింగరాయ స్వామి ఆలయం వరకు పల్లకి సేవ ఊరేగింపు, సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు జ్యోతి కార్యక్రమం, రాత్రికి భజన మరియు రెట్టపాట్ల కార్యక్రమాలు ఉంటాయని, మరుసటి రోజు (గురువారం) ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే జాతర ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిద్దప్ప కోరారు. నిర్వాహకులు జాతర ఉత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు.

# వరి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకూడదు

### అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు



**వనపర్తి బ్యూరో నవంబర్ 05( జనంసాక్షి)**
వరి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకూడదని అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జులకు మరోసారి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ఎఫ్ఏక్యూ నిబంధనలు పాటించాలని, గతంలో చేసిన పొరపాట్లను పునరావృతం చేయకూడదని ఆదేశించారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టార్పాలిన్లు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. సన్నాలకు, దొడ్డు వడ్లకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతి పీపీసీ దగ్గర అన్ని వివరాలతో బ్యానర్ ఏర్పాటు చేయాలన్నారు. బుధవారానికి అన్ని పీపీసీ లను ప్రారంభించాలని ఆదేశించారు. సన్నాలకు, దొడ్డు వడ్ల బస్తాలపై ప్రత్యేకమైన మార్కింగ్ ఉంటుందని అది పక్కాగా వేయాలన్నారు. ప్రతి చిన్న సమాచారాన్ని, ఎప్పటికప్పుడు వెబ్సైటులో ఎంట్రీ చేయాలని సూచించారు. రైతులు వడ్లు పీపీసీ కి తెచ్చిన తర్వాత టోకెన్స్ ఇచ్చి వాటి ఆధారంగా బరువు కొలిచేందుకు చర్యలు తీసుకోవలన్నారు. రైతులు నష్టపోకుండా వారికి అన్ని విషయాలు సమగ్రంగా గైడ్ చేయాలని సూచించారు. సన్నాలకి తేమ శాతం 14 మించకూడదని, పక్కాగా చెక్ చేయాలని చెప్పారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత టాబ్ ఎంట్రీ చేసి, ట్రక్ షీట్ పూర్తి చేయడంతో పాటు, ఒపీఎంఎస్ లో ఎంట్రీ చేయాలన్నారు. ఎక్కడైనా పీపీసీ లలో సరిగ్గా నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు. అదేవిధంగా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని కంప్లైంట్స్ రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, పౌర సరఫరాల శాఖ డిఎం ఇర్ఫాన్, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, ఏపీఎంలు, ఐకేపీ కేంద్రాల ఇంచార్జిలు పాల్గొన్నారు.

# కుల గణ సర్వే మెప్మా ఆర్పిలకు అప్పజెప్పాలి

### మెప్మా పిడికి వినతి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుల గణన సర్వేను మునిసిపల్ పట్టణాలలో ఆర్పీలకే అప్పజెప్పాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్,మెప్మా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సౌభాగ్యమ్మ అద్వర్యంలో మెప్మా పీడీ నారాయణపేట మున్సిపల్ కమిషనర్ సునీత మంగళవరం రోజు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీపట్టానాల్లో పనిచేస్తున్న ఆర్పిలకు వార్డులలో అన్ని కుటుంబాలపై సంపూర్ణ అవగాహన ఉంటుందని ,సమగ్రంగా సర్వే చేయగలరన్నారు. సర్వే శిక్షా ఇచ్చి తీర ఉపాధ్యాయుల చేత సర్వే చేయలని ప్రభుత్వం నిర్ణయం చెయ్యడం అర్పిలకు అన్యాయమన్నారు. డిగ్రీ ,పీజీ, బీడీ చదువుకున్న ఆర్పీలు ఉన్నారు. కావున కులగణన సర్వేలో ఆర్పీలకు అప్పజెప్పాలని కోరారు.మెప్మా పిడి స్పందిస్తూ మీరు తెలియజేసిన సమస్యను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామి ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆర్పీల యూనియన్ నాయకులు లింగమ్మ ,సుజాత, గౌసియా నాగేంద్రమ్మ, జి లక్ష్మీ, రఘుబాయి పరమేశ్వరి తదితరులు ఉన్నారు

# పశు వైద్య శిబిరంలో గర్భకోశ, గాలికుంటు వ్యాధి నివారణ పరీక్షలు



**గద్వాల నడిగడ్డ,నవంబర్ 5 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల పరిధిలోని తుమ్మలచెర్వు గ్రామంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధి,గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం భవిష్య భారత్, ఎల్టీఐ ఫౌండేషన్ సహకారంతో పశువైద్య సిబ్బంది నిర్వహించారు. గ్రామాల్లో వ్యవసాయం అభివృద్ధి కావాలంటే పశు సంపద తోడు ఉంటేనే రైతు కుటుంబాలు ఆర్థికంగా మేలు జరుగుతాయని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి. వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల దిగుబడి పెంపుకు పాడి రైతులు నిత్యం పాడి పశువులకు సరైన పోషణ, పోషక ఆహారం, బలమైన దినుసులతో దానాన్ని తయారు చేసి అందించాలని అన్నారు. చుడి పశువులు కూడ తప్పకుండా గాలి కుంటూ నివారణ టీకాలు చేయించాల న్నారు. గాలి కుంటూ వ్యాధి వల్ల పశువుల నోటిలో, కాలి గిట్టల్లో పుండ్లు, నోటిలో జొల్లు, చొంగ కారడం, మేత తినకుండా ఉండటం, జ్వరం రావడం, బలహీనంగా మారడం,పని చేయలేక పోవడం వంటి లక్షణాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ శిబిరంలో అధికారులు 12 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి వాటికి తగిన మందులు,చికిత్స నిర్వహించారని,233 పశువులకు గాలి కుంటు టీకాలు వేసినట్లు, రైతులకు రాయితీపైన గడ్డి విత్తనాలు ఇచ్చామని, లింగ నిర్ధారణ వీర్యం అందుబాటులో లేదని ఆడ దూడలను మాత్రమే పుట్టించే ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఈ పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భవిష్య భారత్ తెలంగాణ పేదరిక నిర్మూలన ఆఫీసర్ వెంకటేశ్వర్లు,హరికృష్ణ, గట్టు మండల పశువైద్యాధికారి డాక్టర్ శంకరయ్య,ఆలూరు పశు వైద్యాధికారి డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ ప్రియాంక, వెటర్నరీ అసిస్టెంట్ కనకరాజు, పృథ్వి రావు, అబ్దుల్ ఖాజా ఓఎస్ గోపాల మిత్రలు ఊరుకుంద, పరమేష్ నాయుడు, గంగాధర్, గంగాధర్ గౌడ్, గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జనం సాక్షి కథనానికి స్పందన

### బిమాగనూరు మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**మాగనూర్ నవంబర్ 5 (జనం సాక్షి):**

రైతులకు బోనస్ దేవుడెరుగు...అన్న జనం సాక్షి లో మంగళ వారం ప్రచురితమైన వార్తా కథనానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పందించారు. మంగళవారం కలెక్టర్ మాగనూరు మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులు వారి వారి పొలాల దగ్గర ధాన్యం ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలనీ సూచించారు.కొనుగోలు కేంద్రంలో మంచినీటి వ్యవస్థ, రైతులకు నీడ కొసం టెంట్ ,తార్పాలిన్‌లు డ్రాయర్లు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. పొలాల దగ్గరికి వచ్చి ధాన్యం తీసుకెళ్లాలని రైతులు అడుగుతున్నా ప్రభుత్వ ఆదేశానుసారం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకురావాలనీ అన్నారు.కాగా సన్న వడ్లకు మాత్రమే ప్రభుత్వం బోనస్ ఇస్తుందని స్పష్టం చేశారు.రైతులకు మద్దతు ధర కల్పించడం జరుగుతుందని తెలిపారు.కలెక్టర్ వెంబడి డిఎం దేవదాసు, డిసిఓ, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి ,తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో రహ్మతుద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్, వాకిటి శ్రీనివాస్, మహాదేవ్, పవన్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## మానవత్వ విలువలకూడిన ఉన్నత వృత్తి వైద్య వృత్తి

### వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని

**వనపర్తి బ్యూరో నవంబర్05 (జనంసాక్షి)**




వైద్య విద్యా మానవత్వ విలువలతో కూడిన ఉన్నత వృత్తి అని ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని అన్నారు.మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం వైద్యకళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సర నూతన విద్యార్థులు వారి విద్యార్థుల తల్లిదండ్రులు,కళాశాల బోధన సిబ్బంది పరిచయ సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునందిని మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీతో వైద్య విద్యాను అభ్యసించి భవిష్యత్తులో మానవత్వ విలువలు,కల్పనత్వం వైద్య వృత్తిలో నిష్ణాతులవ్వాలని ఆకాంక్షించారు. అహ్లాదా వాతావరణం గల వనపర్తి వైద్య కళాశాలలో సీటు సాధించడం అదృష్టంగా భావించాలన్నారు.గాంధీ,ఉస్మానియా వంటి పేరు మోసిన కళాశాలలో తమకు సీటు రాలేదని దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు. 2022 సంవత్సరం లో ప్రారంభమైన వనపర్తి వైద్య కళాశాల నేషనల్ మెడికల్ కౌన్సిల్‌చే వరుసగా గుర్తింపు పొందిందని,వైద్య విద్యకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గత మూడు సంవత్సరాలుగా దేశం నలుమూలల వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రంగా రావు, ఆనాటమి హెచ్ఓడి, వైస్ ప్రిన్సిపల్ రోహిణి దేవి,కళాశాల ప్రొఫెసర్లు, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం..ఆర్థిక సహాయం

**పెబ్బేరు నవంబర్ 5 (జనం సాక్షి)**



పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో అయ్యప్ప స్వామి దీక్షాపరుల సంఖ్య పెరుగుతుంది. ఈ నేపథ్యంలో స్వాములకు, వచ్చే భక్తులకు సౌకర్యార్థం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో బాత్‌రూంల నిర్మాణానికి పునుకున్నారు. ఆలయ ఎదురు భాగాన ప్రత్యేక స్థలంను కొనుగోలు చేసి అయ్యప్ప స్వామి దీక్ష స్వాములకు,వచ్చే భక్తులకు బాత్రూంలు నిర్మాణం కోసం ఆలయ కమిటీ సభ్యులు దాతలను కోరారు. వెంటనే కొంతమంది అయ్యప్ప స్వామి స్వాములు స్పందించి.... బాసిరెడ్డి. రాఘవేందర్ రెడ్డి(25 వేలు చిన్న మద్దిలేటి 10,116 లు ఏ.ఈ రమేష్ నాయుడు10 వేలు మొబైల్ షాప్ దిలీప్ రెడ్డి 5,116 వేలు,ఆర్మీ ఖాదర్ 50 సిమెంట్ సంచులు దాతలుగా ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వద్దే ఈశ్వర్ మాట్లాడుతూ ఎవరైనా భక్తులు నిర్మాణానికి దాతలుగా భాగ్యస్వాములు ముందుకు వచ్చి, తమకు తోచ్చిన ధన, వస్తువు రూపేనా విరాళాలు ఇచ్చి అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## అంబేద్కర్ ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలలో విజేతగా నిలిచిన భీమ్ రావు జట్టు

**వీపనగండ్ల, నవంబర్ 5 (జనం సాక్షి).**

వీపనగండ్ల మండల కేంద్రంలో పాముకాటు గంగమ్మ జాతర సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలలో భీమ్ రావు క్రికెట్ జట్టు విజేత ట్రోఫీ ని కైవసం చేసుకుంది. గత నాలుగు రోజులుగా నిర్వహించిన ఈ పోటీలలో పలు జట్లు పోటీ పడగా భీమ్రావు జట్టు మరియు జగ్జీవన్ రావ్ జట్లు ఫైనల్ పోటీలు తలపడగా భీమ్ రావు జట్టు విజయం సాధించి కెప్టెన్ గద్దల రాముడు ట్రోఫీతో పాటు, పదివేల రూపాయల నగదు అందుకున్నారు. ద్వితీయ బహుమతి బాబు జగ్జీవన్ రావు జట్టు కెప్టెన్ మీసాల నాగరాజు ట్రోఫీతో పాటు 5000 రూపాయల నగదు అందుకున్నారు. క్రికెట్ టోర్నమెంట్ కు ఆర్థికంగా సహాయం అందించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య, బిఆర్ఎస్ రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, ముంత శివ యాదవ్, ఉపాధ్యాయులు జోల్లు గంగన్న, మధు, రాముడు, రాధాకృష్ణ, సి.ఆర్.పి వెంకటేష్, జగదీష్ లను అభినందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మీసాల నాగరాజు అధ్యక్షత వహించగా, తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రామన్న ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్‌కు అంపైర్లుగా వ్యవహరించిన జనం సాక్షి విలేఖరి నాగేష్‌ను, మీసాల గంగూలి లను సాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యువ నాయకుడు రాజశేఖర్, దయపు రాజు, డి కృష్ణ, నవ భూమి విలేఖరి మీసాల నాగరాజు, పాము నాగులు, మీసాల ఎల్లేష్ పాల్గొన్నారు.




## సమగ్ర సర్వేను విజయవంతం చేయండి

### రజక సంగం జిల్లా అధ్యక్షులు విజయ్

**ఖిల్లా ఘనాపురం నవంబర్ 05 (జనం సాక్షి)**



ఖిల్లా ఘనాపురం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటి ఇంటి సర్వేకు అందరు సహకరించలని రజక సంగం జిల్లా అధ్యక్షులు విజయ్ మంగళవారం మండల కేంద్రంలోని తన నివాసం ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న రజకులు సమగ్రా సర్వేకు ఇంటి ఇంటి కి వచ్చే ప్రభుత్వ అధికారులకు సహకరించాలి సర్వే అధికారులు అడిగా కుటుంబ పత్రాలను చూపించి తమా వివరాలను జాగ్రత్తగా సర్వే పత్రంలో నమోదు చేపించండి ,కుల వృత్తిలో ప్రస్తుతం పని చేసేవారు అయితే సర్వే పత్రం లో కచ్చితంగా రాపించండి కుల సంఘాల గ్రామ కమిటీ,మండల కమిటీలలో బాధ్యతలో ఉంటే నమోదు చేపించాలన్నారు.



## కరెంటు షాక్‌తో కోడె దూడ మృతి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):,**

నారాయణపేట పట్టణం బార్ పేట్ వీధిలో రైతు గొల్ల పెంటప్ప పొలంలో ఉదయం పశుగ్రాసం మేసే సమయంలో కర్రపై వేలడుతున్న విద్యుత్ వైరు తాకడంతో కోడె దూడ మృతి చెందింది.దూడ కరెంట్ షాక్‌తో ఎగిరి కిందపడి చెవిలో రక్తం కారడంతో మిగతా దూడలు పారిపోయాయి. వెంటనే వైద్య చికిత్స కోసం తరలించిన బ్రతకలేకపోయింది. రైతు గొల్ల పెంటప్ప తనకున్న కొంత పొలం తోటలో నాలుగు కోడె దూడలను సాకుతున్నాడు. ఒక దూడ విద్యుత్ ఘాతంతో మృతి చెందడంతో తీవ్ర నష్టానికి గురయ్యాడు. సంఘటన జరిగిన తర్వాత విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

# ప్రగతి పథంలో ప్రజా పాలన

## పుస్తక సంకలనంలో చోటు దక్కించుకున్న పిన్నింటి రత్నం



**చేర్యాల నవంబర్ 05 (జనంసాక్షి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ భాష సాంస్కృతికశాఖ, తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో రూపొందించిన 80 పాటల సంకలన పుస్తకంలో ప్రగతి పథంలో ప్రజా పాలన పుస్తకములో తెలంగాణ ప్రజా సాంస్కృతిక రచయితలు అభినయ శ్రీనివాస్ యశ్పాల్ కోదారి శ్రీనివాస్ అంబటి వెంకన్న చంద్రప్రకాష్, జలజ, దేవత సుధాకర్, బుర్ర సతీష్,చీకోడు నర్సన్న జనగామ శంకర్ రచయితలతో పాటుగా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం రచించిన రెండు పాటలను ప్రభుత్వం ముద్రించిన పుస్తకములో ఉండడంతో సంతోషం వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా పిన్నింటి రత్నం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలుపరుస్తున్న ఆరు గ్యారంటీల సంక్షేమ కార్యక్రమాలు ప్రజాభివృద్ధి పథకాలపై ప్రజల భాషలో జానపద శైలిలో ఈ పాటల పుస్తకం రూపొందించడం జరిగిందని తెలిపారు,ప్రభుత్వం రూపొందించిన ఈ యొక్క పాటల పుస్తకంలో అవకాశం కల్పించిన ప్రధాన సంపాదకులు బాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు,సిద్దిపేట కవులు కళాకారులు సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేశారు.



## కార్తీక మాసం ఆలయాల్లో కార్తీక శోభ

**చేర్యాల నవంబర్ 05 (జనంసాక్షి) :**

స్నానం దానం జపం దీపంలతో అత్యంత విశిష్టతను సంతరించుకుంది. కార్తీక మాసం నెల రోజులు హైందవ సమాజానికి ఎంతో ప్రత్యేకతను కల్గించే మాసం అని అంటారు.. ఈ నెల రోజులు సూర్యోదయానికి పూర్వమే అభ్యంగనం చేసి దేవాలయాల్లో ఉదయం, సాయంత్రం దీపాలను వెల్గించి కార్తీక పురాణం పఠించి తోచిన దానం జపం చేస్తే సైన్స్ శాస్త్రం ప్రకారం ఆరోగ్యం చురుకుదనం అని అందుకే పెద్దలు పూర్వీకులు భక్త మార్గాన్ని చూపారని ఎప్పటిలాగే పట్టణంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రతి సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపం ఆవిష్కరించి గుడి అంతటా దీపోత్సవం నిర్వహిస్తామని ఇది గత 60 ఏండ్లుగా వంశ పారంపర్యంగా కొనసాగుతుందని ప్రధాన అర్చకులు శేషాచార్యాలు, రాజు స్వామీ అన్నారు. ప్రతి సాయంత్రం గంటసేపు జరిపే కార్యక్రమంలో భక్తులు పాల్గొని శివకేశవుల సంపూర్ణ కటాక్షం పొందాలని వారు తెలిపారు. కార్యక్రమంలో సరోజని, హరిన, పద్మ ,లక్ష్మి, సనిత, ఏంబయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.



## వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

### పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ గౌడ్

**చేర్యాల నవంబర్ 05 (జనంసాక్షి):**

వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ గౌడ్ తెలిపారు. మంగళవారం చేర్యాల మండలంలోని దానంపల్లి, దొమ్మాట, గుర్జకుంట, కడవేరుగు గ్రామాలలో పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలను డైరెక్టర్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు దళారులను నమ్మి మోసపోవద్దని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు కొమ్ము రవి, బత్తిని నరసింహులు, బొడిగం జ్యోతి మహిపాల్ రెడ్డి, ఉడుముల బాల్రెడ్డి, తాళ్లపల్లి నరసయ్య, కొమ్ముల బాల నరసయ్య, కడవేరుగు ఏఈఓ పలు గ్రామాల రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెట్టుపై నుంచి పడి వృద్ధుడు మృతి

**కోహీర్ నవంబర్5(జనంసాక్షి):**



చెట్టు పై నుంచి పడి వృద్దుడు మృతి చెందిన సంఘటన మండలంలోని సజ్జాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు అందించిన సమాచారం ప్రకారం మృతుడు మల్లన్న(75) మేకలు మేపుకొని కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పింఛను కోసం జహీరాబాద్ వెళ్లి వచ్చిన మల్లన్న సాయంత్రం 5 గంటల ప్రాంతంలో మేక పిల్లలకు మేత కోసం పక్కనే ఉన్న మేడి చెట్టు ఎక్కాడు. కొమ్మలు కొస్తుండగా ప్రమాదవశాత్తు కొమ్మ విరిగి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన మల్లన్న ను చికిత్స నిమిత్తం కోహీర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం డాక్టర్ల సూచన మేరకు సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మ్యాక రమేష్ ఎన్నిక

**హుస్నాబాద్ (జనంసాక్షి):**

తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ,సింగిల్ విండో డైరెక్టర్ దళిత నాయకులు మ్యాక రమేష్ ను మంగళవారం రోజు తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ నియమించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ సంఘంలో బలోపేతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాలయ్య ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లాలో అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా మ్యాక రమేష్ చేసిన సేవలు గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం జరిగింది జిల్లాలో అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రచారం చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ గ్రామ గ్రామాన కమిటీలు వేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన మ్యాక రమేష్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో దళిత బహుజన ఉద్యమాలు, తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన అదేవిధంగా ఎంపిటిసిగా, సింగిల్ విండో డైరెక్టర్ గా పనిచేసిన నా అనుభవాన్ని గుర్తించి నాకు ఈ జిల్లా స్థాయి పదవిని ఇచ్చిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేకమైన జై భీమ్ తెలియజేస్తూ వారిచ్చిన పని విధానాన్ని అంబేద్కర్ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శిలు తౌందూరి ఎల్లన్న కండే సుధాకర్ ,హుస్నాబాద్ మండల అధ్యక్షులు బెజ్జంకి బాబు, చిగురుమామిడి మాజీ ఎంపీపీ తాడూరి కృష్ణ,మెరుగు వెంకన్న బెజ్జంకి సారయ్య సినియర్ దళిత నాయకులు, వేముల జగదీష్,ఎనగండుల సంపత్,గడ్డం కుమార్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలి

### జెడ్పీ డిప్యూటీ సిఈఓ స్వప్న

**హత్నూర, నవంబర్ 5 (జనం సాక్షి)**

కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని జెడ్పీ డిప్యూటీ సిఈఓ స్వప్న కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. మండల కేంద్రమైన హత్నూర, దౌల్తాబాద్, మంగాపూర్, దౌలాపూర్, చందాపూర్, దేవులపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మంగళవారం వారు సందర్శించారు. రైతుల తీసుకొచ్చిన ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించారు.కేంద్రాల వద్ద రైతులు ఎలాంటి ఇబ్బందులూ ఎదర్కోకుండా వారికి మౌళిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. వారి వెంట స్థానిక తహసీల్దార్ ఫర్హీన్ షేక్, డిపిఎం కొమురయ్య, డిప్యూటీ తహసీల్దార్ దావుద్, ఆర్ఐ శ్రీనివాస్, ఐకెపి ఎపిఎం దేవెందర్, సిసిలు మహేష్, కల్పన తదితరులు ఉన్నారు.



## మృతుడి కుటుంబానికి 5లక్షల ఆర్థిక సహాయం అందజేత

### డిఈ చాంద్ పాషా

**చిలప్ చేడ్ నవంబర్ 05 (జనంసాక్షి)**

మండలం లోని చిట్కూల్ గ్రామానికి చెందిన పోతరపల్లి లచ్చయ్య గత కొన్ని రోజుల క్రితం అతని బోర్ బావి వద్ద ప్రమాదవ షత్తు కరంట్ షాక్తో మరణించారు. ప్రభుత్వం అతని భార్య యగు పోతరపల్లి లలితకు మంగళవారం నాడు 5,00,,000/–ఐదు లక్షల చెక్‌ను మెదక్ చాంద్ పాషా అకౌంటెంట్ వేణు చిట్కూల్ గ్రామానికి చెందిన, మాజి ఎంపీటీసీ సుభాష్ రెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షులు విట్టల్ రెడ్డి సమక్షంలో పోతరపల్లి లలితకు చెక్‌ను అందచేయడం జరిగింది

## సమగ్ర కుటుంబ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

**చారకొండ, నవంబరు 5 (జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో ఇస్సాకుహసేన్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో బుధవారం నుంచి సర్వే ప్రారంభం కానుందని అందుకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. మండలంలో సర్వేకు 7,328 ఇండ్లు గుర్తించడం జరిగిందని ఇందుకుగాను 49 మంది ఎన్యూమరేటర్లు, 5 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందిగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. సర్వేకు మండల ప్రజలు సహకరించాలని ఈసర్వే ఈనెల చివరి వరకు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఇసాకు హసేన్ పేర్కొన్నారు.

# కులగననలో కురుమ బిసిబి అని స్పష్టంగా రాయించుకోవాలి

**మండల కురుమ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ కురుమ**



**సదాశివపేట నవంబర్ 5(జనం సాక్షి)**
సదాశివపేట మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్నటువంటి కురుమ కుల సోదరులందరూ బుధవారం నుండి జరగబోయే కులగనన కార్యక్రమంలో కురుమ కుల సోదరులు ప్రతి ఒక్కరు కూడా కుల గణన కార్యక్రమంలో పాల్గొని కురుమ కులం పేరు అడిగిన సమయంలో బిసిబి కురుమ అని స్పష్టంగా రాయించుకోవాల్సిందిగా కోరుతున్నాం. కొదరు పేరు పక్కన యాదవ్ అని రాసుకోవడంతో కురుమ జనాభా సరైన సంఖ్య రావడం లేదు. అదే మాదిరిగా బిసి-బిలో ఉన్న కురుమలు బిసి - ఢీలోకి వెళ్ళవలసి వస్తుంది. కావున ప్రతి ఒక్కరు కూడా ఇది మంచి అవకాశం గా భావించి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని, ప్రతి ఒక్కరు కూడా కురుమ బిసి-బి అని రాయించుకోవాల్సిందిగా కోరుతున్నాం. కులం పేరు తప్పు చెప్పకుండా సరైన కులాన్ని చెప్పి సర్వేకి వచ్చే వారికి కూడా సహకరించి మన జనాభాను కూడా సరైన సంఖ్య చూపించవలసిన అవసరం ఉంటుంది. కావున మనం రాయించే సమయంలో అందరం కూడా గుర్తించుకొని బిసి-బి కురుమ అని రాయించవలసిందిగా కోరారు.



# కుల జన గణ కుటుంబ సర్వే సమావేశానికి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**సిద్దిపేట బ్యూరో నవంబర్ 05 (జనంసాక్షి)**
హైదరాబాద్ బోయిన పల్లిలో కుల జన గణ సమగ్ర కుటుంబ సర్వే విధి విధానలపై సమీక్ష సమావేశంనకు వస్తున్నా రాహుల్ గాంధీని కలిసేందుకు సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ ఆధ్వర్యంలోలో భారీగా తరిలిన కాంగ్రెస్ శ్రేణులు సిద్దిపేట నుండి తరలివెళ్లారు. ఈ సందర్బంగా నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ప్రవేశం పెట్టిన కుల జన గణ కుటుంబ అవగాహన సర్వే చాలా అవసరం అని ఈ సర్వే వల్ల బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంనకు సిద్దిపేట నుండి సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరి. రాష్ట్ర మైనారిటీ నాయకులు కాలీముద్దీన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూజల గోపి కృష్ణ మంద పాండు, షాబుద్దీన్, మిద్దె రవి, మెరుగు రాజు, చంది శ్రీనివాస్, రషద్, అర్షద్, మున్నా వనజ. సంతోషి మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల13న ఖేడ్ నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సు

**నారాయణఖేడ్: నవంబరు 5 (జనం సాక్షి)**
టీజీఎస్ఆర్టిసి నారాయణఖేడ్ డిపో నుంచి అరుణాచలానికి ప్రత్యేక ప్యాకేజ్ అరుణాచలం గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు ప్రయాణికులకు చుట్టుపక్కల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం తెలిపారు .ఈనెల 13 బుధవారం రోజున సాయంత్రం 4 గంటలకు నారాయణఖేడ్ నుంచి అరుణాచలం బస్సు బయలుదేరును. 14వ తారీఖు. కాణిపాకం విఘ్నేశ్వర స్వామి దర్శనం, మరి అదే రోజు వేలూరు మహాలక్ష్మి అమ్మవారి గోల్డెన్ టెంపుల్, ఆరోజు రాత్రి ఏడు గంటలకు అరుణాచలం, 15వ తారీకు ఉదయం ఐదు గంటలకు అరుణాచలం గిరిప్రదక్షిణ చేయడం జరుగుతుందని అన్నారు.అరుణాచలం నుంచి సాయంత్రం బయలుదేరి 16వ తారీఖు జోగులాంబ శక్తిపీఠం అమ్మవారి దర్శించుకొని సాయంత్రానికి నారాయణఖేడ్ చేరుకోవడం జరుగుతుంద న్నారు. ఇట్టి అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ మల్లేశంగారు తెలిపారు. రాను పోను చార్జీలు కేవలం 4500 రూపాయలు మాత్రమే భక్తులు ఫోన్ నెంబర్ వినియోగించుకోవడానికి డిపో మేనేజర్. నారాయణఖేడ్ నంబర్ 9959223170 అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు. 9704885694 బుకింగ్ ఇంచార్జ 967666 7703... 9441071134 పాండును సంప్రదించగలరు ఇట్టి ఫోన్ నెంబర్ 24/7 అవైలబుల్ ఉంటుందని అన్నారు.

# వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి..!

- **విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించం**
- **ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి,జేరిపోతుల జనార్ధన్**

హుస్నాబాద్ (జనంసాక్షి):
రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో విద్యార్థులతో మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో సంక్షేమ వసతి గృహ అధికారులు సక్రమంగా మెనూ పాటించాలని, నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించి, విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ వసతి గృహ అధికారులను హెచ్చరించారు.. మంగళవారం రోజున సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ఎడ్ల గురువారెడ్డి భవన్లో ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విద్యార్థి సంఘాల పోరాటాలు, త్యాగాల ఫలితంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెరిగాయని,అవి పెంచినందుకు నూతన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని,అదే విధంగా ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల పట్ల ఇంకా శ్రద్ధ చూపించాలని, ప్రతి సంవత్సరం పెరిగిన ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచడానికి ప్రయత్నం చేయాలని అన్నారు..ఇక సంక్షేమ వసతి గృహ అధికారులు గతంలో మెస్ చార్జీలు తక్కువ ఉన్నాయని,నిత్యావసర వస్తువుల ధరలు ఎక్కువ ఉన్నాయని విద్యార్థులకు నాసిరకం ఆహారం అందించడం,మెనూ సక్రమంగా అమలు చేయకపోవడం జరిగిందని, ఇటీవల మెస్ కాస్మొటిక్ చార్జీలు భారీగా పెంచిన సందర్భంగా విద్యార్థులకు సక్రమంగా మెనూ అందించాలని, నాణ్యమైన ఆహారం తో కచ్చితంగా చికెన్, కోడిగుడ్లు,అరటిపండ్లు అందించాలని ఆయన అన్నారు. కొంతమంది అధికారులు సక్రమంగా పని చేయడం లేదని,వసతి గృహానికి సరిగా రావడం లేదని,విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.. బోగస్ హాజర్లు వేసి తప్పుడు లెక్కలు చూపిస్తూ,హాస్టళ్లలో అక్రమాలకు



పాల్పడుతున్నారని,అలాంటి అధికారులపై దృష్టి పెడతామని అన్నారు.. విద్యార్థులను పట్టించుకోకుండా,నిర్లక్ష్యం చేస్తూ,సక్రమంగా విధులు నిర్వహించని వార్డెన్ లపై చర్యలు తీసుకునే వరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. నవంబర్ నెల చివరి వారంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాలను సందర్శిస్తామని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు,జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, జిల్లా నాయకులు జక్కుల అనిరుధ్, బాణోత్ నవీన్, యాశీన్, శ్రావణ్‌లు ఉన్నారు..

# ధాన్యం కొనుగోలు రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

## అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ బ్యూరో, నవంబర్ 5( జనం సాక్షి):**
దాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం హవేలీ ఘన్పూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా జిల్లాలో కొనుగోళ్లు చేపట్టాలని, .



దాన్యం కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు.జిల్లాలో 490 సెంటర్లు ప్రారంభించడం జరిగిందని ఇప్పటివరకు 1870 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని రవాణా సంబంధిత విషయాల్లో ప్రణాళిక బద్ధంగా వ్యవహరించి పగడ్బందీగా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. సన్న, దొడ్డు రకం దాన్యం బస్తాలు విడివిడిగా భద్ర పరచాలని, రకాలు గుర్తించడానికి వీలుగా చేరిగిపోకుండా గుర్తులు వేయాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన దాన్యం ట్యాగింగ్ చేసిన మిల్లులకు రవాణా చేసేందుకు, రవాణాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘన్పూర్ తాసిల్దార్, సింధు రేణుక, డిప్యూటీ తాసిల్దార్ నవీన్, కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు అందరికీ ప్రమాద బీమా..!

## కరీంనగర్ మాజీ మేయర్ రవిందర్ సింగ్

హుస్నాబాద్ (జనంసాక్షి):
కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, వరంగల్ జిల్లాలలోని పట్టభద్రులు అందరితో పాటు ప్రభుత్వ, ప్రయివేట్ ఉపాధ్యాయులకు రూ 1రూపాయికే 5లక్షల రూపాయల ప్రమాద భీమా (ఇన్సూరెన్) చేయిస్తామని కరీంనగర్ మాజీ మేయర్ రవిందర్ సింగ్ అన్నారు. మంగళవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రైవేట్, ఉపాధ్యాయులు ,పట్టభద్రులుతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తన రాజకీయప్రస్థానాన్ని వారితో పంచుకున్నారు. తాను కరీంనగర్ మేయర్ ఉన్నప్పుడు 1 రూపాయికే నల్లా కనెక్షన్తో పాటు ఒక్క రూపాయికే అంత్యక్రియల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ సందర్భంలో దేశ వ్యాప్తంగా మున్సిపల్ సమీక్ష సమావేశంలో ప్రధాన మంత్రి మోడీ ఆధ్వర్యంలో జరిగిన మున్సిపల్ సమావేశంలో అప్పటి కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు కరీంనగర్ను గుర్తు చేస్తూ తనను అభినందించిన విషయాన్ని గుర్తు చేశారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీలో దిగుతున్నానని తనను ఆశీర్వదిస్తే ఎమ్మెల్సీగా పట్ట భద్రులు, ప్రభుత్వ-ప్రయివేట్ టీచర్ల సంక్షేమానికి దేశంలో ఎక్కడా లేని విధంగా సంస్కరణలు తీసుకొస్తానన్నారు.





# అరెస్టు జరిగేటట్లు చూడండి

**శివ్వంపేట నవంబర్ 5 (జనంసాక్షి):**
ంండల పరిధిలోని దొంతి గ్రామానికి చెందిన మల్లవరం వెంకటరెడ్డి అలాగే ఇదే గ్రామానికి చెందిన కోదాస్ పూలమ్మ కోదాస్ స్వామిలను గత నెల19న దూషించి, దాడి చేశాడు, ఇందుకు గాను వెంకటరెడ్డి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసును పోలీసులు నమోదు చేశారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెట్లపల్లి యాదగిరి తెలిపారు. ఇంతవరకు వెంకటరెడ్డిని అరెస్టు చేయకపోవడం పలు అనుమానాలు తావిస్తుందని, ఇటీవల వెంకట రెడ్డి మరోసారి కోదాస్ స్వామిని నీ అంతు చూస్తానని హెచ్చరిస్తుండడంతో ఈ విషయాన్ని స్వామి దంపతులు ఎమ్మార్పీఎస్ నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు.దీంతో వారందరూ వెంకట్ రెడ్డి ని వెంటనే అరెస్టు చేయాలని మంగళవారం తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను హైదరాబాదులో కలిసి ఇటీవల దొంతిలో జరిగిన పరిణామాలపై వివరించారు. కోదాస్ స్వామిని నీ అంత చూస్తానని బెదిరించిన విషయాన్ని వారు చెప్పారన్నారు.వెంకటరెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని ప్రాధేయపడడంటంతో దీనిపై ఎస్సీ, ఎస్టీ చైర్మన్ స్పందించి, జిల్లా ఎస్పీతో మాట్లాడడం జరిగిందని జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రెసిడెంట్ చెట్లపల్లి యాదగిరి పేర్కొన్నారు. ఈ సమయంలో మాజీ ఎంపీటీసీ దొంతి కోదాస్ లక్ష్మికుమార్, మాజీ ఉప సర్పంచ్ కోదాస్ సత్యనారాయణ, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ మేదరి ముత్యాలు తదితరులు ఉన్నారు.

## నారాయణపేట-మక్తల్-కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభించాలి

**జి వెంకట్రాంరెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి**

**మఖ్తల్ నవంబర్ 05 (జనంసాక్షి)**

నారాయణపేట జిల్లా సస్యశ్యామలంగా మారాలంటే నారాయణపేట - మక్తల్ - కోడంగల్ ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభించి వ్యవసాయానికి సాగునీరు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మక్తల్ నియోజకవర్గం కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం నారాయణపేట జిల్లా ద్వితీయ మహాసభలు మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నవంబరు 3, 4 తేదిలలో రెండు రోజులపాటు విజయవంతంగా జరిగాయని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం



ముందు ఉంచేందుకు మహాసభలో 12 తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు. నారాయణపేట-మక్తల్- కొడంగల్ ఎత్తిపోతల పథకము పనులు వెంటనే ప్రారంభించాలి. జిల్లాలో బీఈడీ, ఇంజనీరింగ్ ,పీజీ ,కాలేజీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. జిల్లాలో పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలి. మున్సిపల్ కేంద్రాలలో నూతన కోర్సులతో కూడుకున్న ఐటిఐ ఒకేషనల్ వంటి వృతి విద్య కాలేజీలను ఏర్పాటు చేయాలి. సాగునుటి సమర్థ వినియోగానికి ప్రధాన వాగులు, గొలుసుకట్టు చెరువుల మధ్యలో చెక్ డ్యాములను నిర్మించాలి. అన్ని మండలాల కేంద్రాలను కలిపె డబల్ రోడ్డు మంజూరు చేయాలి. మక్తల్ -నారాయణపేట రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుగా మార్చాలి. నేరేడగం భూత్పూర్ గ్రామాల నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీని అమలు చేయాలి. కృష్ణ వికారాబాద్ రైల్వే లైన్ మంజూరు చేయాలి. జిల్లాలో పాలసీతాల కేంద్రాలను మంజూరు చేయాలి. చేనేత, మత్స్య, గొర్రెల మేకల పెంపక,గీత,క్షౌర, రజక తాడితర వృత్తులకు చేయూత ఇవ్వాలి. అవసరమైన పనిముట్లు ,మార్కెట్ సదుపాయము, సబ్సిడీ రుణాలు ఇవ్వాలి. మక్తల్ నియోజకవర్గ కేంద్రమును రెవిన్యూ డివిజన్ కేంద్రంగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి వెంకటరామిరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులుగా గోపాల్, పుంజనూరు ఆంజనేయులు, బాల్ రామ్, జిల్లా కమిటీ సభ్యులుగా గోవింద్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## స్టేట్ లెవెల్ కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**మఖ్తల్ నవంబర్ 05 (జనంసాక్షి)**

స్టేట్ లెవెల్ కబడ్డీ పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు రేడియం పాఠశాల పాఠశాల కరస్పాండెంట్ అంజిరెడ్డి తెలిపారు. మహబూబ్ నగర్ జోనల్ స్థాయి 68వ కబడ్డీ పోటీల్లో అండర్ 14 బాలుర విభాగంలో జరిగిన టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌లో రేడియంట్ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు హరీష్, విశాల్ స్టేట్ లెవెల్ కబడ్డీ టీంకు సెలెక్ట్ కావడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల ఎంపికపై పాఠశాల కరస్పాండెంట్ అంజిరెడ్డి సార్, ప్రిన్సిపాల్ బాల్ రాజ్ రెడ్డి, డైరెక్టర్ బాల్ రెడ్డి, ఫిసికల్ డైరెక్టర్ భీంరెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.




## సమాజంలో పాత్రికేయుల సేవాలు మహోన్నతమైనవి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

సమాజంలో పాత్రికేయుల పాత్ర మహోన్నత మైనవని పాత్రికేయులు సమాజ శ్రేయస్సుకు సైనికుల్లా పని చేస్తు అన్యాయలను ఎదురించి నిజాలను నిర్భయంగా వార్తల రూపంలో సమాజానికి అందించే వారు పాత్రి కేయులని జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మనోహర్ ప్రసాద్ గౌడ్ అన్నారు. ఐజే యూ అనుబంధ సంస్థ టియు డబ్ల్యూజె నూతన జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన నారాయణ్ రెడ్డిని మంగళవారం బాలకేంద్రంలో ఎస్పి బాలసుబ్రహ్మణ్యం అభిమాన సంఘం ఆధ్వర్యంలో పూల మాల శాలువ తలపాగ జ్ఞాపికతో సత్కారించి మిఠాయిలను పంపిణి చేశారు. కార్యక్రమంలో బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వసంత్ కుమార్, సంగ నర్సింహులు చంద్రశేఖర్, రఘు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల లోపు బీపీ షుగర్ పేషంట్లకు ఫాలోఅప్ చేయాలి

ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్యకిరణ్మయి

మల్దకల్ నవంబర్ 5(జనంసాక్షి)

జోగులంబ గద్వాల జిల్లాలో ఉన్న ప్రతి బీపీ షుగర్ పేషెంట్లకు ప్రతినెల 10వ తారీకులోపు బీపీ షుగర్ ఉన్నవారి అందరికీ గ్రామాల, పట్టణాలలో ఆశా కార్యకర్తల సహాయంతో వారిని పిలిపించి బీపి షుగర్ పరీక్షించిన తర్వాతే హెల్త్ సిబ్బంది నెల మందులు ఇచ్చి ఫాలో నిర్వహించాలనిఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె సంధ్య కిరణ్మయి అన్నారు. మంగళవారము జిల్లా కేంద్రంలోని డాక్టర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్లైన్ ఆఫ్ లైన్ ఎంట్రీ చేయాలని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లయందు పనిచేస్తున్న ఎంఎల్ పిహెచ్ పి,బిఏఎంఎస్ డాక్టర్లకు సూచించారు.ఈ విషయంలో నిర్లక్ష్యం వహించరాదని,ట్రీట్మెంట్ లో ఉన్నవారు ప్రైవేట్ వారైనా సరే వారి యొక్క పారామీటర్స్ చెక్ చేయాలని తెలిపారు. గవర్నమెంట్ లో ఉన్న వారికి మందులు ఇవ్వాలని తెలిపారు.జిల్లాలో అన్ని మందులు అందుబాటులో ఉన్నాయని,కాంబినేషన్ మందులు కూడా ఇస్తున్నామని తెలిపారు.

## మద్యపానం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు

**మాగనూరు ఎస్సై అశోక్ బాబు**

**మాగనూరు నవంబర్ 5 (జనంసాక్షి)**

వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యపానం సేవించి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ అశోక్ బాబు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం మంగళవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారిపై ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..కార్ అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి



ప్రయాణించరాదని ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదని. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలని అన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## సెల్ఫీ వీడియో తీసుకొని ఉప్పరి పల్లి రైతు మందడి వర్ధ రెడ్డి ఆత్మహత్య

**ఖిల్లా ఘనాపురం 05 (జనం సాక్షి)**

ఖిల్లా ఘనాపురం పొలానికి వెళ్లే బాట విషయంలో సొంత పాలి వారు అన్నా మాటలకు తీవ్ర మనస్థాపానికి గురై రైతు మందడి వర్ధరెడ్డి (44) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ఉప్పరిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలకు వెళితే ఉప్పరి పల్లి గ్రామానికి చెందిన మందడి వర్ధ రెడ్డి గత కొంత కాలంగా తన వ్యవసాయా పొలంలో బాట విషయంలో పాలివారైనా మేఘారెడ్డి, కరుణాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, గొల్ల ఉషాన్న అను వ్యక్తులు వెధిస్తున్నారని వారి మాటలకు



తీవ్ర మనస్థాపం చెంది తన చావుకుపై వ్యక్తులే కారణం అని సెల్ఫీ వీడియో తీసికొని సోమవరం ఉదయం సుమారు 10 గంటల సమయంలో తన పొలం వద్దకు పొలం పనుల నిమిత్తం వెళ్తున్నానని భార్య సరితకు చెప్పి వెళ్లి మానసికంగా తీవ్ర వేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై, సురేష్ గౌడ్ తెలిపారు.

## యాసంగి పంటల్లో కలుపు నిర్వహణ గురించి శాస్త్రవేత్తలు అవగాహన

**మల్దకల్ నవంబర్5(జనంసాక్షి)**

మండల కేంద్రంలోని రైతువేదిక లోవ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతులకు వీడియో కాన్ఫరెన్స్ దృశ్యశ్రవణ విధానం ద్వారా అవగాహన కల్పించారు. వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు కలిగిన రైతు వేదికలనుండి రైతులకు నేరుగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన చేశారు. ముఖ్యంగా ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో యాసంగి పంటల్లో కలుపు నిర్వహణ గురించి డాక్టర్ టి రాంప్రకాష్ సైంటిస్ట్ ,వీడు మేనేజ్మెంట్ రాజేంద్రనగర్ వివరించడం జరిగింది.యాసంగి పంటల్లో ప్రగతిశీల రైతులు అనుభవాల గురించి వేణుగోపాల్ రెడ్డి,రాజన్న సిరిసిల్ల, శ్యాంసుందర్ రెడ్డి మంచిర్యాల వివరించారు. యాసంగి పంటలలో తెగుళ్ల వ్యాధుల నిర్వహణ గురించి రామకృష్ణ బాబు సైంటిస్ట్



ఎంటమాలజీ ఆన్ బాలాజికల్ కంట్రోల్లో క్రాప్ పెస్ట్ రాజేంద్రనగర్ వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజశేఖర్,వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు సోదరులు వీక్షించారు.

# అవినీతిమయం

ఇలా తిరిగినా పని అవుతుందన్న నమ్మకము లేదు. ఇటీవల కాలంలో ఏసీబీ అధికారులు దూకుడు ప్రదర్శించి అవినీతి అధికారులను పట్టుకొని అరెస్టు చేసినా వనపర్తి జిల్లాలోని అధికారులు ఏమాత్రం జంకడం లేదు. పాలకుల ఉదాసీనత రెవెన్యూ , మున్సిపల్ ,రవాణా, సబ్ రిజిస్టార్ ,ఎస్టీవో, ఎక్సైజ్ ఆయా శాఖల ఉద్యోగులకు వరంగా మారింది.


## కాసులు కురిపిస్తున్న ధరణి

వ్యవసాయ భూముల రక్షణకు తీసుకువచ్చిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారింది.అయితే ఇందులో మార్పులు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చట్టంలోనే కాదు దానిని అమలు చేసే అధికారుల్లో అక్రమార్కులు తయారయ్యారు. అందులోని లోసుగులను అనుకూలంగా మల్చుకొని రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. ధరణి సెక్షన్లో వనపర్తి జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాల్లో రాజకీయ నేతలు, దళారులు, వ్యాపారులకు మాత్రమే పనులు సాఫీగా సాగుతున్నాయి. సామాన్యులకు చుక్కెదురే అవుతుంది. నెలల తరబడి తిరిగినా ఫైల్ కదడం లేదు. అసలు సమస్య ఏమిటో ఎవరు చెప్పరు. ఐదు గుంటల కోసం స్లాట్ బుక్ చేస్తే చేయరాదు అంటూ కొర్రీలు పెట్టి వారి దగ్గర డబ్బులు గుంజుతారు.ప్రతి స్లాట్ బుకింగ్ కు ఒక రేటుగా నిర్ణయించి కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా అధికారులు దండుకుంటున్నట్లు తెలిసింది. కిందిస్థాయి అధికారి నుంచి పై స్థాయి అధికారి వరకు పైసలిస్తేనే పనులు జరుగుతాయని ఆరోపణలు ఉన్నాయి.

## రిజిస్ట్రార్ కార్యాలయంలో వసూళ్లు

వనపర్తి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రూ.లక్షలు డబ్బులు దండుకొని నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి.వనపర్తి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో గతంలో అక్రమాలు జరగడంతో సబ్ రిజిస్టార్ పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఓ వెంచర్ కు సంబంధించి రిజిస్ట్రేషన్ లో ఆరోపణలు ఉన్నాయని రిజిస్ట్రేషన్ చేయొద్దని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చిన పెడచెవిన పెట్టారు. దీంతో పాటు ఆరోపణలు రావడంతో సబ్ రిజిస్టార్ ను సస్పెండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలో అత్యధిక ఆదాయం జిల్లా కార్యాలయాల్లో ఏదోకటి.

## ఏసీబీకి చిక్కిన పెబ్బేరు మున్సిపల్ కమిషనర్



అక్టోబర్ 22న లంచం తీసుకుంటూ వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీబీ మహబూబ్ నగర్ రేంజ్ ఇన్‌చార్జి డీఎస్పీ శ్రీకృష్ణగౌడ్ కథనం మేరకు.. గతేడాది పెబ్బేరు లోని పలు వార్డుల్లో తాను చేసిన సీసీ రోడ్లు, పెయింటింగ్ పనులకు బిల్లులు చేయాలని కాంట్రాక్టర్.. మున్సిపల్ కమిషనర్ ఆదిశేషను కలిసి విజ్ఞప్తి చేశారు. ఒక్కో పనికి రూ.83,930 చొప్పున మూడు పనులకుగాను బిల్లులు ఇవ్వాలని కోరగా.. రూ.25 వేల లంచం ఇవ్వాలని కమిషనర్ డిమాండ్ చేయగా రూ.20 వేలకు ఒప్పందం కుదిరింది. ఆదిశేషు సదరు కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ దాడులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, కేసు నమోదు చేశారు. ఇదే సమయం లో హైదరాబాద్‌లోని కమిషనర్ ఇంట్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు చేశారు.



## వనపర్తిలో పట్టుబడ్డ ముగ్గురు విద్యుత్ అధికారులు

మే 31న కొత్తకోట మండలం నిర్విన్‌కు చెందిన కాంట్రాక్టర్ ఎన్ ప్రవీణ్, లక్ష్మీనారాయణకు చెందిన రెస్టారెంట్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశాడు. ఇందుకు సంబంధించి రూ.2,11,421 బిల్ చేయడానికి విద్యుత్ శాఖ ఎస్‌ఈ పీవీ నాగేంద్రకుమార్, డీఈ నరేందర్, ఏఈ మధుకర్‌ను కాంట్రాక్టర్ సంప్రదించాడు. బిల్లు చేసేందుకు రూ.21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయగా.. రూ.19 వేలకు ఒప్పుకొన్నాడు.బాధితుడు ప్రవీణ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ప్రవీణ్ వనపర్తి ఎస్‌ఈ కార్యాలయంలో ఈ ముగ్గురికి మొత్తం డబ్బును చెల్లిస్తుండగా, రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు.



## వనపర్తి జిల్లా ఎక్సైజ్ అధికారి ప్రభు వినయ్ సస్పెండ్

వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ ను సస్పెండ్ చేస్తూ ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ ఇటీవల ఉత్తర్వులు విడుదల చేశారు.వనపర్తి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రభు వినయ్ గత 4 నెలల నుంచి విధులకు హాజరు కాకుండా,హాజరు రిజిస్టర్ మరియు ఫైళ్లను ఇంటివద్దకే తెప్పించుకుని సంతకాలు చేస్తూ జీతం తీసుకుంటున్నాడని,సర్వీస్ రిజిస్టరులో పుట్టినతేదీ మార్చుకుని, చట్టవిరుద్ధంగా సర్వీస్ పొడిగించుకోవటంతో పాటు సీనియారిటీ లిస్టులో అక్రమాలకు పాల్పడ్డారని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్.రాచాల యుగంధర్ గౌడ్ వనపర్తి జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్మరియు ప్రిన్సిపల్ సెక్రెటర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో ప్రభు వినయ్ అవినీతి,అక్రమాలపై విచారణ జరిపిన అధికారులు అతన్ని సస్పెండ్ చేశారు.

# దళారుల వ్యవస్థను అరికట్టాలి

### టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి



**మెదక్ బ్యూరో, నవంబర్ 5 (జనం సాక్షి):** దళారుల వ్యవస్థను వెంటనే అరికట్టాలని, వడ్ల తేమ శాతం 17%కు పెంచాలని అన్ని కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి అదనపు కలెక్టర్ మెంచు నగేష్ కు మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ మాజీ జెడ్పి వైస్ చైర్ పర్సన్, యం. లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,బిఆర్ఎస్ శ్రేణులతో కలసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యమును వెంటనే సేకరించి తూకం వేయాలని కోరారు. దాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, అన్నిరకాల మౌలిక వసతులు కొనుగోలు కేంద్రాలలో కల్పించాలన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరుగా చేపట్టాలని, ఆయా కొనుగోలు కేంద్రాల వద్ద మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాల గురించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలిని పేర్కొన్నారు. అన్ని రకాల సన్నరకం ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి రవాణా చేయాలని, రైస్‌మిల్లర్లు, రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోని చర్యలు తీసుకోని ట్రక్‌షీట్ అందజేయాలి కోరారు. తడిసిన ధాన్యాన్ని మరియు మొలకెత్తిన ధాన్యాన్ని కూడా వెంటనే కొనుగోలు చేయాలలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో పట్టణ కో కన్వీనర్ గడ్డమీద కృష్ణ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజు, ఆర్కే శ్రీనివాస్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజగౌడ్, నాయకులు ప్రభు రెడ్డి, మాయ. మల్లేశం, మెడీశెట్టి.శంకర్, మధు,మోహన్ రాథోడ్, రామచంద్రారెడ్డి, సాయిలు, లింగం ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



# దివ్య కృపపై హత్యాయత్నం చేసిన నిందితుడి అరెస్ట్

### మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్

**మెదక్ బ్యూరో, నవంబర్ 5 (జనం సాక్షి):** మెదక్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద సోమవారం ఉదయం దివ్య కృప పై జరిగిన హత్యాయత్నం చేసిన నిందితుడు దనసిరి చైతన్యను 24 గంటల్లో అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు . డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఇంస్టాగ్రామ్ లో 2022 నుంచి దివ్య కృప తో పరిచయం చేసుకుని ప్రేమ పేరుతో వేధించడంతో అమ్మాయి అతడిని దూరం ఉంచడంతో ఆ కోపంతో హత్య యత్నానికి పాల్పడినట్లు డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. నిందితుడు మెదక్ పట్టణం బస్టాండ్ లో పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నిందితుడు వద్ద సెల్ఫోన్ మరియు రక్తపు మరకలు అంటిన షర్టును స్వాధీన పరచుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ అమ్మాయిలు తెలియని వారితో ,పరిచయం లేని వారితో, ఇన్స్టాగ్రామ్ లో ఇతర సామాజిక మాధ్యమాలలో సమాచారం పంచుకోవద్దని సూచించారు పరిచయం లేని వ్యక్తులకు ఫోటోలు వ్యక్తిగత సమాచారం ఇవద్దన్నారు. అమ్మాయిలు ఎవరైనా ఆకతాయిలు ఫోన్లో గాని ఎక్కడైనా కానీ బస్టాండ్ వద్ద గాని వేధించినట్లు గుర్తిస్తే వెంటనే షీ టీంకుకాని, 100 కాల్ గాని చేసినట్లయితే పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది తెలిపారు.

# శివ్వంపేట పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ



**శివ్వంపేట నవంబర్ 5 (జనంసాక్షి):** త్వరలోనే శివ్వంపేట పోలీస్ స్టేషన్ కు పూర్తిస్థాయిలో ఎస్ఐనీ కేటాయిస్తామని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఆయన తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, సీఐ రంగాకృష్ణలతో కలిసి శివంపేట పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించి, కేసులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమోదైన మిస్సింగ్ కేసులను త్వరలోనే చేదిస్తామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే, ఎవర్ని అయిన ఉపేక్షించబోమని ఎస్పీ హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే విచారణ జరిపి, అవి వాస్తవం అని తేలితే వెంటనే కేసులు నమోదు చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ఎస్ఐ రాజు, ఏఎస్ఐ శ్రీనివాస్, ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

జిల్లాలోని దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డులో పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, చిన్న చింత కుంట మండలంలో ఐ.కె.పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ముచ్చింతల, అప్పంపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పిఏసిఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం పరిశీలించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, సన్నరకం ధాన్యంకు మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు బోనస్ గా ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి,



కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్యాడి క్లీనర్ లను ఉపయోగించి చెత్త, తాలు లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. నిర్ణీత తేమ శాతం, నాణ్యతా ప్రమాణాలు ప్రకారం ధాన్యానికి క్రమ పద్ధతిలో టోకెన్లు అందచేసి రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. ముచ్చింతలలో వరి కోతలు చేస్తున్న హర్వెస్టర్ లను పరిశీలించారు. రైతులు ధాన్యం ఆరబెట్టి 17 శాతం లోపల తేమ, తాలు లేని ధాన్యం తీసుకు వచ్చేలా వ్యవసాయ అధికారులు అవగాహన కలిగించాలని కలెక్టర్ సూచించారు. పత్తి క్షేత్రంలో కూలీలతో మాట్లాడారు రోజు ఎంత కూలీ వస్తుందని, ఎంత వరకు పని చేస్తారని, పత్తి పొలంలో కూలీగా పనిచేస్తున్న పులి జానకి ఇంటర్మీడియట్ చదువుకొని పనికి రావడం కలెక్టర్ గమనించి ఉపాధి అవకాశాలు గల అడ్వాన్స్ ఆధునాతన కోర్సులలో శిక్షణ పొందాలని సూచించారు. కలెక్టర్ వెంట పౌర సరఫరాల శాఖ డిఎం.విక్రమ్, సహకార అడిట్ అధికారి టైటస్ పాల్, అదనపు డిఆర్‌డిఓ జోజప్ప తదితరులు ఉన్నారు.



## ఈనెల 7న పాలమూరులో - మాదిగల ధర్మయుద్ధ మహాసభ సదస్సును విజయవంతం చేద్దాం

**తాడూర్ నవంబర్ 5(జనంసాక్షి).**

తాడూర్ మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎమ్మార్పీఎస్జిల్లా కో కన్వీనర్ కర్నే పరమేష్ మాదిగ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి ఎంఎస్పీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ గూట విజయ్ మాదిగ గారు మాట్లాడుతూ....ఈ నెల 7వ తేదీన మహబూబ్ నగర్ లో జరగబోయే మాదిగల మహాసభ సదస్సుకు,ఢిల్లీ సుప్రీంకోర్టు లో ఎబిసిడి వర్గీకరణ సాధించి మొదటిసారిగా పాలమూరు గడ్డపై అడుగుపెట్టబోతున్న ముఖ్య అతిథి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారు హాజరవుతున్న సందర్భంగా భారీ ఎత్తున తాడూర్ మండలం లోని వివిధ గ్రామాలలోని ఎంఎస్పీ అనుబంధం సంఘాల నాయకులు భారీ ఎత్తున మంద కృష్ణ మాదిగ అన్న గారి మీటింగ్ కు తరలి రావాలి అన్ని కోరడమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొనవారు గడ్డం విజయ్, నల్లకంటి నాగన్న, యాకోబు బండారు ప్రకాష్, రాజు, రవి, సైదుల్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులలో, ఏటిఎమ్‌ల వద్ద కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి.**

**మఖ్తల్ నవంబర్ 05 (జనంసాక్షి)**

మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మక్తల్ ఎస్బిఐ బ్యాంక్, బ్యాంకుల వద్ద పరిసరాల్లో ఉన్న ప్రజలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం బ్యాంకుల వద్ద కస్టమర్లకు లావాదేవీలు జరిపే సమయంలో అమౌంట్ ఇంటికి తీసుకెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బ్యాంకులలో, ఏటీఎం వద్ద ప్రతిరోజు లావాదేవీలు జరపడానికి వచ్చే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని, అధిక మొత్తం లో డబ్బులు డ్రా చేసే సమయంలో, తీసుకొని వెళ్లే సమయంలో ఏమరపాటుగా ఉండరాదని తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏటీఎంలో డబ్బులు డ్రా చేసే సమయంలో కొత్త వ్యక్తులకు ఏటీఎం కార్డ్స్ ఇవ్వరాదని, అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలను నమ్మరాదని తెలిపారు. ప్రస్తుత కాలంలో బ్యాంకుల వద్ద దొంగలు అధిక మొత్తంలో లావాదేవీలు జరిపే వారిపై మాటు వేసి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుపోయే



సమయంలో వెంట ఫాలో అయి మార్గమధ్యలో ఎక్కడైనా ఆపిన ప్రజలందరు చూస్తుండగానే రెప్పపాటు కాలంలోనే దొంగతనాలు చేసి తప్పించుకోని వెళ్లడం జరుగుతుందని కావున బ్యాంకు వచ్చే ప్రజలు కస్టమర్లు జాగ్రత్తలు పాటించాలని ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంటే ఇద్దరు ముగ్గురు ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ తెలిపారు.



## ఆశ వర్కర్లకు సర్వే నుండి మినహాయింపు ఇవ్వండి

**మల్దకల్ నవంబర్ 5(జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లాలో బుధవారం నుండి ప్రారంభంకానున్న సమగ్ర కుటుంబ సర్వేలో ఆశా వర్కర్లను మినహాయింపు ఇవ్వాలని జోగులాంబ గద్వాల జిల్లా డీఎంహెచ్వో సిద్ధప్పకి జిల్లా ఆశా వర్కర్ యూనియన్ అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి సునీత వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ యూనియన్ సభ్యులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# 700 ఏళ్ల నాటి ఇంద్రేశ్వరాలయాన్ని పునరుద్ధరించాలి



## పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి

**తాడూర్ నవంబర్ 5(జనంసాక్షి)**

నాగర్ కర్నూల్ కు తాడూరుకు దాదాపు 6 కిలోమీటర్ల దూరంలో ఇంద్రకల్ గ్రామ పొలాల్లో ఉన్న కాకతీయుల కాలం ఇంద్రేశ్వరాలయం శిథిలావస్థలో ఉందని కాపాడి భావి తరాలకు అందించాలని పురావస్తు పరిశోధకుడు ప్లీచ్ ఇండియా సీఈఓ డాక్టర్ ఈమనిశివనాగిరెడ్డి గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ కు చెందిన ప్రముఖ సాహిత్య అభిమాని .జర్నలిస్ట్ ముచ్చర్ల దినకర్ .కవి ఎదిరేపల్లి కాషాన్నలు ఇచ్చిన సమాచారం మేరకు మంగళవారం ఇంద్రేశ్వరాలయాన్ని సందర్శించినట్లు తెలిపారు. గర్భాలయం ,అర్థ మండపం, మహా మండపంతో పాటు ఉన్న ఇంద్రేశ్వరాలయం 700 సంవత్సరాల నాటి కాకతీయ ఆలయ వాస్తు శిల్పానికి అద్దం పడుతుందన్నారు. ఆలయం విలువల ద్వారా శాఖలు శివలింగం దేవతలు మిగతా మండపాలతో ఆటో నందులు చక్కటి మహిషాసురమర్ధిని శిల్పాలు నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా ఉన్నాయని అన్నారు. చరిత్ర కు ప్రాధాన్యత గల ఈ శిల్పాలను భద్ర పరిచి ఆలయాన్ని పునరుద్ధరించాలని శివనాగిరెడ్డి గ్రామస్తులకు విన్నపం చేశారు. ఆలయానికి మరమ్మత్తులు చేసి గత వైవాన్ని సంతరించుకునేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తుం వెంకటేశ్వర రెడ్డి గ్రామస్తులు కొత్తపల్లి జానయ్య ,వీ తిరుపతయ్య తోపాటు పలువురు పాల్గొన్నారు.



## పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు-ఎస్సై శంషుద్దీన్

**చారకొండ, నవంబర్ 5 (జనంసాక్షి)**

పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని ఎస్సై శంషుద్దీన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని టోల్ గేట్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై శంషుద్దీన్ మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకొంటాయని అన్నారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన పత్రాలను తప్పని సరిగా వెంట ఉంచుకోవాలని అన్నారు. ఎవరైన మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని అదేవిదంగా పోర్ విల్లర్ వాహనదారులు సీటు బెల్టు దరించాలని అన్నారు. వాహనదారులు రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఎస్ఐ శంషుద్దీన్ వెంట హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలం ఉన్నారు.